


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 29 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 313 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## త్వరలో ఆర్టీసీ కార్మికులకు శుభవార్త

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



● 2లో


# పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన!

### కసరత్తు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం

### ఎంబీ రికార్డులు ఉంటేనే బిల్లుల చెల్లింపులు

**హైదరాబాద్, జనవరి 28 (అక్షరం న్యూస్)**

సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన అమలులోకి రానున్నది. పంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగిన విషయం తెలిసిందే. వీరి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తున్నది. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాల మేరకు పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు జిల్లా యంత్రాంగం కసరత్తు పూర్తిచేసింది. పంచాయతీలవారీగా స్పెషల్ ఆఫీసర్ల జాబితాను సిద్ధం చేసింది. ప్రభుత్వం అడిగిందే తడువుగా జాబితాను పంపించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.



**ఆయా శాఖల ఉద్యోగులకు బాధ్యతలు**

గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లను నియమిస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలలో పనిచేస్తున్న వీరికి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు గ్రామ పంచాయతీలను కేటాయించనున్నారు. వీరిపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

**ఎంబీ రికార్డులుంటేనే చెల్లింపులు**

జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు తమ పదవీ కాలంలో చేపట్టిన బిల్లుల చెల్లింపులకు కచ్చితంగా ఎంబీ రికార్డులు ఉండాల్సిందేనని పంచాయతీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ, ఎస్ఎఫ్‌సీ, జనరల్ ఫండ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో వివిధ పనులను చేపట్టడం జరిగింది. ఆయా పనుల్ల చాలావాటికి బిల్లులు చెల్లింపులు జరగలేదు. పదవీ కాలం ముగుస్తున్నా చేసిన బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ వద్ద ప్రస్తావించగా పంచాయతీలలో పూర్తిచేసిన పనులకు సంబంధించి ఈనెలాఖరులోగా ఎంబీరికార్డులు, గ్రామ పంచాయతీ తీర్మానాలు, స్టాక్ రిజిస్టర్ ఉంటే బిల్లులు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

# తొమ్మిదోసారి బిహార్ సీఎంగా ప్రమాణం చేసిన నితీశ్ కుమార్..

### మంత్రివర్గంలో ఎవరున్నారంటే..



బిహార్‌లో కొద్దిరోజులుగా కొనసాగుతున్న హైడ్రామాకు తెరపడింది. ఉత్కంఠల నడుమ జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మిదో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధన్‌కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్.. మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో

మిగతా 2లో..

# తొక్కేస్తామన్నోళ్లే పత్తాలేరు!

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, జనవరి 28 (అక్షరం న్యూస్):**

బీఆర్ఎస్‌ను తొక్కేస్తామన్నోళ్లే ఇప్పుడు పోటీలో లేకుండాపోయారని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. 3 ఫీట్లు లేనోడు బీఆర్ఎస్ పార్టీని వంద ఫీట్ల లోతుకు తొక్కుతాడా? అని సీఎం రేవంత్‌కు చురకలంటించారు. 'కేసీఆర్‌ను తొక్కుతం, బొందపెడతం, గులాబీ జెండా కనబడకుండా జేస్తం అని చాలా మాట్లాడుతున్నడు. గతంలో నీ లెక్క పిచ్చిమాటలు, ప్రగల్భాలు మీ గురువర్యులు మాట్లాడింద్రు. ఇంతకు ముందున్న పెద్ద పెద్ద తీస్‌మార్‌ఖాన్లు మాట్లాడిన్రు. వాళ్లతోనే కాలేదు. నీతోనేమైది'అని ఎద్దేవా చేశారు. 'నీ అసంటోళ్లు మస్తుగస్తరు.. పోతరు. కాలం కలిసొస్తే వానపాము సైతం నాగుపాములై బుసలు కొడుతాయి' అంటూ విమర్శించారు.

'రాహుల్‌గాంధీ భారత్ జోడో అంటుంటే దేశమంతా కాంగ్రెస్ చోడో అంటున్నది. ఆ పార్టీలోని నేతలు ఎక్కడోళ్లు అక్కడికెళ్లుతున్నరు. కేంద్రం లో బీజేపీకి చెక్‌పెట్టే శక్తి కాంగ్రెస్‌కు లేదు. దమ్ము, ధైర్యం తెగింపు, సత్తా



మిగతా 2లో..


# నేటి చట్టాలు రేపటి కోసం

### ప్రస్తుత కాలానికి అనుగుణంగా చట్టాలను ఆధునికీకరిస్తున్నాం

### సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జనవరి 28: "ప్రస్తుత కాలానికి అనుగుణంగా చట్టాలను ఆధునికీకరిస్తున్నాం. నేడు మారుతున్న ఈ చట్టాలు రేపటి భారత దేశాన్ని మరింత బలోపేతం చేస్తాయి" అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవ(75వ వార్షికోత్సవం) వేడుకలను ఆదివారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా డిజిటల్ సుప్రీంకోర్టు రిపోర్ట్స్(డీజీ ఎస్సీఆర్), డిజిటల్ కోర్ట్స్ 2.0, సుప్రీంకోర్టు నూతన వెబ్‌సైట్‌లను ప్రధాని ప్రారంభించారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. ఇటీవల తీసుకువచ్చిన మూడు కొత్త నేర న్యాయ చట్టాలతో దేశ న్యాయ, పోలీసింగ్, విచారణ వ్యవస్థలు సరికొత్త యుగంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. వందల ఏళ్లనాటి చట్టాల నుంచి కొత్త చట్టాలకు మారుతున్న క్రమంలో ఈ ప్రక్రియ సజావుగా ఉండేలా చూసుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు సామర్థ్యం పెంపుదల, చట్టాలపై అవగాహనకు సంబంధించిన శిక్షణను ప్రారంభించినట్టు చెప్పారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కూడా ముందుకు

మిగతా 2లో..



# మీకు సీఎం పదవెందుకు?. బార్, మసీదు చాలదా?

### కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ధ్వజం



● 2లో

# కేసీఆర్ ఉద్యమాలు అందరికీ స్ఫూర్తి



బీసీల కులగణనను వెంటనే చేపట్టాలి

దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి

ఓబీసీలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు

మధ్యప్రదేశ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

● 2లో

### 45 రోజులలో 12 కోట్ల మంది

# మహాలక్ష్మిల ప్రయాణం

### తెలంగాణలో 'ఉచిత బస్సు ప్రయాణం' ఓ చారిత్రక నిర్ణయం

### టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్





● 2లో

# తొక్కేస్తామన్నోళ్లే పత్తాలేరు!

అంతకన్నా లేదు. బీజేపీ, మోదీని ఆపాలన్నా.. నిలువరించాలన్నా.. బలమైన నాయకులన్న ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యం' అని స్పష్టం చేశారు. కేసీఆర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్‌లాంటి నాయకులకు ఓట్లేస్తేనే బీజేపీని ఆపగలుగుతామని చెప్పారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికలపై అనురించాల్సిన వ్యూహంపై కార్యకర్తలు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ కూడబలుక్కొని ఒక్కటవుతున్నాయని, ప్రజలు గమనించాలని సూ చించారు. 2 ఎమ్మెల్సీ స్థానాలకు ఒకేసారి ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, రేవంత్ ఢిల్లీకి వెళ్లి అమిత్‌షాను కలిసి వేర్వేరుగా ఎన్నిక లు జరిపేలా కుట్ర పన్నారని ఆరోపించారు. ఒకేసారి నిర్వహిస్తే ఒకటి కాంగ్రెస్, మరొకటి బీఆర్‌ఎస్ గెలిచేదని తెలిపారు. రెండుపార్టీల కుట్రల వల్ల రెండు స్థానాలు కాంగ్రెస్ గెలిచిందని, ఇది కాంగ్రెస్, బీజేపీల మధ్య పెవికాల్ బంధం అంటూ విమర్శించారు. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను క్యాబినెట్ తీర్మానించి పంపితే తిరస్కరించిన గవర్నర్.. కోదండరాం పేరు పంపితే సంతకం చేశారని అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ అభ్యర్థి స్పీకర్ ఏకగ్రీవం కావడానికి సహకరించామని, ఆ ఇంగితం తమకు ఉన్నదని తెలిపారు. తెల్లారి అసెంబ్లీ సమావేశంలో గవర్నర్ ప్రసంగం ఓ కాంగ్రెస్ కార్యకర్త గల్లీలో మాట్లాడిన మాటలకన్నా హీనంగా ఉన్నదని, ఆమె నోటికొచ్చినట్టు మాట్లాడారని విమర్శించారు.

పదేండ్లు కేసీఆర్ తెలంగాణను నాశనం పట్టించారని, అప్పులపాలు చేశారని, రాష్ట్రాన్ని దివాలా తీయించారంటూ మాట్లాడారని మండిపడ్డారు. ఆర్థికశాఖ శ్వేతపత్రంపై హరీశ్‌రావు, తాను, విద్యుత్తు శాఖపై జగదీశ్‌రెడ్డి తిప్పికొట్టామని చెప్పారు. కేసీఆర్ పంపిన ముగ్గురు సైనికులం గట్టిగా తిప్పికొట్టామని, కేసీఆరే అసెంబ్లీకి వస్తే ఎట్లుంటదో ఆలోచించాలని అన్నారు. అధికారంలోకి వస్తామని వారికే నమ్మకం లేక కాంగ్రెసోళ్లు చార్‌సౌ బీస్ హామీలిచ్చారని ధ్వజమెత్తారు. 'కేసీఆర్ లక్ష రుణమాఫీ చేసి గెలిచిపోతాడనుకుంటుండు.. నేను డిసెంబర్ 9నాడు రెండు లక్షలు మాఫీ చేస్తా' అన్న రేవంత్ ఇంతవరకూ చేయలేదని విమర్శించారు. మహిళలకు ఫ్రీ బస్సుల సంఖ్యను పెంచాలని, అద్దె బస్సుల అద్దెను పెంచాలని డిమాండ్‌చేశారు. 6 గ్యారెంటీలు అని చెప్పి 13 గ్యారెంటీలు ఇచ్చారని, అవి అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడతామని స్పష్టంచేశారు.

కరీంనగర్‌కు బండి చేసింది సున్నా!

'ఐదేండ్ల కాలంలో ఓ బడి తేలే.. ఓ గుడి తేలే. నేతన్నకు, గీతన్నకు, రైతుకు చివరికి ప్రజలకు పనికొచ్చే ఒక్క పనిచెయ్యలేదు' అంటూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెల్లారితే కేసీఆర్‌ను తిట్టుడు, అమిత్‌షా చెప్పులు మోసుడు తప్ప కరీంనగర్ ఎంపీగా ఆయన చేసిందేమిటని నిలదీశారు. ఈ ఐదేండ్ల కాలంలో ఆయన చేసిన పనేంటో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. ఎంపీగా బండి విఫలమయ్యారని విమర్శించారు. ఎంపీ ల్యాడ్స్ రూ.5 కోట్లుంటే సంజయ్ అయిదు పైసలన్న తేలేదని మండిపడ్డారు. కరీంనగర్ పార్లమెంట్‌లో ఓటు అడిగే హక్కు బండికి లేదని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని కార్యకర్తలకు సూచించారు. సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ కావాలని తాను వినోద్‌కుమార్‌తో కలిసి పదిసార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి వినతి పత్రాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ ఎంపీగా ఉండి కూడా సిరిసిల్ల, జమ్మికుంటలో ఉన్న నేతన్నల కోసం బండి సంజయ్ ఒక్క పథకం తేలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అధికారం పోయిందని ఆగంకావొద్దు

అధికారం పోయిందని ఆగంకావొద్దని కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఇది చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని చెప్పారు. వంద స్పీడుతో ఇరవైనాలుగున్నరేండ్లు ఉరికామని, సర్వీసింగ్ అవసరం పడదా? అని అన్నారు. తప్పకుండా మళ్లీ మనమే వస్తామని, ప్రజలు మనదగ్గరకే వస్తారని చెప్పారు. ప్రజలు మనల్ని తీసి అవతల పారేయలేదని, 119 నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు గౌరవప్రదంగా 39 స్థానా లు అంటే మూడో వంతు ఇచ్చారని, 14 స్థానాల్లో కేవలం నాలుగైదు వేల ఓట్ల తేడాతోనే ఓడిపోయామని తెలిపారు. అందులో సగం గెలిచినా అధికారంలోకి వచ్చేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 39.8%, బీఆర్‌ఎస్‌కు 37% ఓట్లు రాగా, 1.8 శాతం తేడా మాత్రమే ఉన్నదని అన్నారు. ఈ ఏడాదంతా మనకు ఎన్నికలున్నాయని, పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా పనిచేస్తేనే గట్టి పునాది పడుతుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను పార్టీ కార్యకర్తల కోసం పనిచేస్తానని చెప్పారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్: వినోద్

సాధ్యంకాని హామీలిచ్చి సామాన్య ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసినం అని రైతులు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. కేసీఆర్‌కు గిరిజనులు, పేదలపై ఉన్న ప్రేమతో 33 జిల్లాలు చేసి, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జిల్లాలను కుదించాలన్న కాంగ్రెస్ సర్కారు కుట్రలను తిప్పికొడుతామని హెచ్చరించారు. ప్రభుత్వంలో ప్రతిపక్షపార్టీకే ఎక్కువ పనులవుతాయని చెప్పారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌ది మేనేజ్‌మెంట్ కోటా!

'నువ్వు ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రివి కాదు.. ఢిల్లీని మేనేజ్ చేసుకొని మాణిక్యం ఠాకూర్‌కు రూ.50 కోట్లు ఇచ్చి మేనేజ్‌మెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నవ్. ఎన్నటికీ, ముమ్మాటికీ కేసీఆర్ కాలిగోటికి కూడాసరిపోవు' అంటూ రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తాను వేరే ఉద్దేశంతో అనడం లేదని, కేసీఆర్ అనే వ్యక్తి లేకపోతే తెలంగాణ ఎక్కడిది? రాష్ట్రానికి వచ్చే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పదువులు ఎక్కడివి అని? ప్రశ్నించారు.

ప్రాజెక్టులపై అవినీతి జరిగితే ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. వచ్చే పంట వరకు రైతు భరోసా ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డ ఆటోవాలాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మార్పు కోరి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించినోళ్లంతా ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారని చెప్పారు. ఓటు వేయలేదన్న సాకుతో నేతన్నలపై కక్షసాధింపులకు పాల్పడితే 39 మంది పార్టీ ఎమ్మెల్యేలం కలిసి ప్రభుత్వాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. నేతన్నలకు అండగా ఉండి వారికి వచ్చే సంక్షేమ పథకాలు అమలయ్యేదాక పోరాడుతామని చెప్పారు.

సిరిసిల్లను వదిలిపెట్టను

తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం సిరిసిల్లను వదలబోనని, మీ అన్నగా, మీ తమ్ముడిగా అండగా ఉంటానని కార్యకర్తలకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల రుణం తీర్చుకుంటానని పునరుద్ఘాటించారు. అధికారం పోయిందన్న నెపంతో తాను సిరిసిల్లను వదిలి పోతున్నానంటూ ఈ మధ్య పేపర్లు, టీవీల్లో వస్తున్న వార్తలపై ఆయన పై విధంగా స్పందించారు. ఇలాంటి పుకార్లను నమ్మవద్దని కోరారు. మీ శాసన సభ్యుడిగా మీ కోసం శక్తి మేరకు పనిచేస్తానని, సిరిసిల్ల ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారంపై అసెంబ్లీలో తనగొంతుగా వినిపిస్తానని స్పష్టం చేశారు.

# మీకు సీఎం పదవెందుకు?. బార్, మసీదు చాలదా?

**హైదరాబాద్, జనవరి 28 (అక్షరం న్యూస్)**

హిందూ మతం గురించి మాట్లాడే బండి సంజయ్ కు రాజకీయాలెందుకని, మతం పెట్టుకుంటే చాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. "24 గంటలు తాగి పండే మీ అయ్యకు సీఎం పదవెందుకు? బార్ పెట్టుకుంటే చాలదా? నిత్యం మసీదులు, ముస్లింలని మాట్లాడే నీకు రాజకీయాలెందుకు మసీదు ఏర్పాటు చేసుకుంటే సరిపోదా?" అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్ కు కండకావరమెక్కి మాట్లాడుతున్నారని, అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు.

ఈరోజు సాయంత్రం ఉప్పల్ ఆర్వోబీని పరిశీలించేందుకు వచ్చిన బండి సంజయ్ ను కేటీఆర్, వినోద్ కుమార్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. ఆయనేమన్నారంటే%ొా%కేటీఆర్ కు కండకావరం తలకెక్కింది. నేను హిందూ ధర్మం కోసం మాట్లాడితే మతం పెట్టుకోవాలట%ొా% సిగ్గు లేకుండా మాట్లాడుతున్నడు%ొా% మీ అయ్య 24 గంటలు తాగి పండుకుంటున్నడు కదా%ొా% మీ అయ్యకు సీఎం పదవి ఎందుకు? బార్ పెట్టుకుంటే సరిపోతుంది కదా? నువ్వు మాట్లాడితే ముస్లింల గురించి మాట్లాడుతున్నవ్ కదా.. హిందూ ధర్మమంటే నీకు గిట్టదు కదా.. మసీదు పెట్టుకో.. నీకు రాజకీయాలెందుకు? రాష్ట్రంలో 99 శాతం మంది దేవుడిని నమ్మేవాళ్లున్నారు. నేనడుగుతున్న. కేటీఆర్ దేవుడిని నమ్మని నాస్తికుడు%ొా% దేవుడిని నమ్మేవాళ్లు నాస్తికుడి ఎందుకు ఓటేయాలో ఆలోచించాలి. కోట్ల రూపాయల ఆదాయం సంపాదించడానికే యాదగిరిగుట్టను నిర్మించామని చెప్పిన మూరు?డు కేటీఆర్.

– %ూంజవతీఅంవఎవత్ –

జశ్రీశింవ్రాశ్రీఖఎవతీఖఅఅఎశేం.అఅ

%ఇకనైనా తెలంగాణకు పట్టిన దరిద్రం కేసీఆర్ కుటుంబం. మీ అరాచకాలను, అహంకారంపై పోరాడి తరిమి కొట్టింది బీజేపీయే. కారు సర్వీసింగ్ కు పోయిందట%ొా% తాగి కారు నడిపే మీ అయ్యలాంటోళ్ల వల్లే కారు షెడ్డుకు పోయింది. రిపేర్ కు కూడా పనికిరాకుండా పోయింది. పాత సామానోళ్లు కూడా ఆ డొక్కు కారును కొనే పరిస్థితి లేదు.కేటీఆర్ కు దమ్ముంటే బీఆర్ఎస్ పాలనలో ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చారో చెప్పాలి. మేం రాబోయే ఎన్నికల్లో మోదీ చేసిన అభివృద్ధి, ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చారనే వివరాలను పూర్తి స్థాయిల్ ప్రజల్లోకి తీసుకెళతాం%ొా

%ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే%ొా%రాసి పెట్టుకోండి. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నాన్ లోకల్. ఆయన ఏనాడూ కరీంనగర్ ప్రజలను పట్టించుకోలేదు. ఏనాడూ ప్రజలను కలవలేదు.

ఎన్నికలొస్తున్నాయని తెలిసి డ్రామాలాడుతున్నడు.. ఆయన మాటలను ఎవరూ పట్టించుకోరు. అంటూ బండి పేర్కొన్నారు..

ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీని అందుబాటులోకి తేవాల్సిందే

జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో జాప్యానికి కోవిడ్, డిజైన్ మార్పుతోపాటు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా ప్రధాన కారణమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మిస్తున్న ఈ ఆర్వోబీ నిర్మాణం విషయంలో గత ప్రభుత్వ సహకారం లోపించిందన్నారు. ప్రస్తుతం ఆయా సమస్యలన్నీ అధిగమించి పనులు కొనసాగుతున్నాయని, వచ్చే ఆగస్టు నాటికి ఆర్వోబీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

అప్పటిదాకా తాను నిద్రపోనని, అధికారులను నిద్రపోనీయనని అన్నారు. ఇకపై ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు.ఈరోజు సాయంత్రం ఉప్పల్ ఆర్వోబీ వద్దకు వచ్చిన బండి సంజయ్ పనుల పురోగతిని పరిశీలించాను. 2017లో ప్రారంభమైన ఆర్వోబీ పనులు 6 ఏళ్లు దాటినా ఎందుకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు. ఆర్వోబీ పనులన్నీ పరిశీలిస్తూ.. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2017లో ప్రారంభమైన జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో తీవ్ర జాప్యానికి కారణం కోవిడ్, డిజైన్ మార్పే కారణమని అధికారులు చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని, రాష్ట్ర అధికారుల సహకారం కూడా లోపించిందని తెలిపారు. డిజైన్ మార్పు జరిగిన తరువాత అంచనాల విలువ పెరగడం, కాంట్రాక్టర్ మార్పుతో నిర్మాణంలో జాప్యం జరిగిందన్నారు. రీ టెండర్ నిర్వహించి పనులు మొదలు పెట్టామని, ఆగస్టులోపు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. దీంతోపాటు అతి త్వరలోనే ఉప్పల్ రైల్వే స్టేషన్ ను కూడా సమగ్రంగా అభివృద్ధి చేస్తామని, ఈ మేరకు కేంద్రం నుండి నిధులు తీసుకొస్తామని వెల్లడించారు

.అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తాను ఎన్నికల కోసం ఇక్కడికి రాలేదన్నారు. కరీంనగర్ ఆర్వోబీతోపాటు ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో పురోగతిపై ఇప్పటికే పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించానని తెలిపారు. రాబోయే ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు హామీ ఇచ్చారు.కేంద్ర నిర్లక్ష్యంవల్లే ఆర్వోబీ నిర్మాణంలో జాప్యం జరిగిందంటూ బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ చేసిన ఆరోపణలపై స్పందిస్తూ%ొా%.10 ఏళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉంది కదా?.. ఎందుకు పూర్తి చేయలేకపోయారు? ఇది రాష్ట్ర, కేంద్ర భాగస్వామ్యంతో నిర్మిస్తున్నదే కదా%ొా% మరి ఎందుకు సహకరించడం లేదు? నీ మేధావితనం ఎందుకు పూర్తి చేయలేకపోయింది? నువ్వు పార్లమెంట్ లో మాట్లాడిన అని చెప్పినవ్ కదా%ొా% దేనికి ఉపయోగపడ్డది? కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు సంపాదించడానికి, బ్లాక్ మెయిల్ చేయడానికే నీ మాటలు ఉపయోగపడ్డాయి కానీ ప్రజలకు ఒరిగిందేమిటి? టిప్పర్ లో పట్టేనన్ని దరఖాస్తులిచ్చిన మేధావి.. ఒక్క పని కూడా ఎందుకు సాధించలేకపోయారని ప్రశ్నించారు.

# నేటి చట్టాలు రేపటి కోసం

రావాలని, న్యాయవ్యవస్థలోని అన్ని విభాగాల సామర్థ్యాలను పెంచేందుకు సహకరించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. విశ్వసనీయమైన న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ అనేక నిర్ణయాలు తీసుకుంటోందని వెల్లడించారు.

జన్ విశ్వాస్' బిల్లు ఈ రూపంలో వచ్చిందేనని, దీనివల్ల న్యాయవ్యవస్థపై పడుతున్న అనవసరపు భారాన్ని తగ్గిపోతుందని చెప్పారు. "మధ్యవర్తిత్వ చట్టంతో న్యాయస్థానాలపై భారం తగ్గుతుంది. ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాన్ని మెరుగుపరుస్తుంది" అని ప్రధాని తెలిపారు. సుప్రీంకోర్టు భవనాల విస్తరణ, మౌలిక సదుపాయాలకు సంబంధించి రూ.800 కోట్ల పనులకు గత వారమే ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. అయితే, కొత్త పార్లమెంటు భవనంపై పిటిషన్లు వేసినట్టుగా.. సుప్రీంకోర్టు మౌలిక సదుపాయాల కల్పనను సవాల్ చేస్తూ ఎవరూ పిటిషన్ వేయరని భావిస్తున్నట్టు వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు నిర్ణయాలు డిజిటల్ రూపంలో అందుబాటులోకి రావడం, తీర్పులు స్థానిక భాషల్లో అనువదించే ఏర్పాటు చేయడం పట్ల ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు. ఈ తరహా ఏర్పాట్లు దేశవ్యాప్తంగా ఇతర కోర్టుల్లోనూ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, ఇతర న్యాయమూర్తులు, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సుప్రీంకోర్టు సీజేఐ

సుప్రీంకోర్టు తీర్పులు ఇక నుంచి డిజిటల్ నివేదికల రూపంలో ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి రానున్నాయని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ.. "ఇదొక మహత్తరమైన రోజు. రాజ్యాంగం ద్వారా ప్రజలు వారికి వారే ఏర్పాటు చేసుకున్న కోర్టు ఇది. పౌరుల పరస్పర గౌరవానికి రాజ్యాంగం పెద్దపీట వేసింది" అని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. భవిష్యత్తు గురించి చెబుతూ.. దేశం మొత్తానికి సంబంధించిన రియల్ టైమ్ జ్యుడీషియల్ డేటాను పర్యవేక్షించేందుకు వీలుగా సాంకేతికతతో కూడిన 'వార్ రూమ్'ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని కోర్టుల్లోనూ కీలకమైన పదవుల్లో మహిళలను నియమించినట్టు తెలిపారు.

# తొమ్మిదోసారి బిహార్ సీఎంగా ప్రమాణం చేసిన నితీశ్ కుమార్..

ప్రమాణస్వీకారం చేయించారు. నితీశ్‌తో పాటు మరో ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకరం చేశారు.జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఇద్దరు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. జేడీయూ నుంచి విజయ్ కుమార్ చౌదరి, విజయేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకరం చేశారు. డిప్యూటీ సీఎంలుగా బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి సంతోశ్‌కుమార్, సుమన్ మంత్రులుగా ప్రమాణం చేశారు. స్వతంత్ర ఎమ్మెల్యే డాక్టర్ ప్రేమ్‌కుమార్ కూడా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు.243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా మారింది. ఆర్జేడీ నుంచి 79 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో వైపు 78 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ రెండో అతిపెద్ద పార్టీగా ఉంది. జేడీయూకు కేవలం 45 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 122 సీట్లు కావాలి. ఈ లెక్కన ఆర్జేడీకి ఇంకా 43 మంది సభ్యులు అవసరం. జేడీయూ–బీజేపీ కలిస్తే వారి కూటమికి 123 మంది ఎమ్మెల్యేల బలం లభిస్తుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సరిపోతోంది. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు జేడీయూకు మద్దతు తెలపడంతో నితీశ్ కుమార్ నేతృత్వంలో జేడీయూ–బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది.

# కేసీఆర్ ఉద్యమాలు అందరికీ స్ఫూర్తి

**హైదరాబాద్, జనవరి 28 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆ స్ఫూర్తితో ఓబీసీ హకుల సాధన ఉద్యమం సాగాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పట్టదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని ఓబీసీ హకుల కోసం మధ్యప్రదేశ్‌లో పోరాటాన్ని ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. దామాషా ప్రకా రం రిజర్వేషన్లు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డా రు.బీసీ కులగణన చేపట్టాలని, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం పోస్ట్‌డేటెడ్ చెకు వంటిదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రి త్వ శాఖ ఏర్పాటు చేయాలని వెల్లడించారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని దతియాలో నుంచి ఓబీసీ హకుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్‌సింగ్ యాదవ్ తలపెట్టిన 'పీడిత్ అధికార్ యాత్ర' ప్రారంభోత్సవానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.యాత్రను ప్రారంభించిన అనంతరం కవిత మాట్లాడుతూ.. ఓబీసీలను ఐక్యం చేయడానికి దామోదర్‌యాదవ్ ముందడుగు వేయటం ప్రశంసనీయమని కొనియాడారు. ఇది ప్రజల కోసం, వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న ఉద్యమమని పేర్కొన్నారు. 'రాహుల్‌గాంధీ వం టి వారు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. దేశంలో ఓబీసీ న్యాయమూర్తులు ఎంత మంది ఉన్నారని అడుగుతున్నారు. ఎవరి తప్పు? అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఓబీసీ న్యాయమూర్తుల సంఖ్యను ఎందుకు ఎకువ చేయలేకపోయింది?' అని ప్రశ్నించారు.ఇదే రాష్ట్రానికి చెందిన ఓబీసీ మహిళ ఉమాభారతి సీఎంగా పనిచేయడమేకాక జాతీయ స్థాయిలో కీలక నాయకురాలిగా ఎదిగారని ప్రస్తావించారు. దామోదర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణను సాధించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఓబీసీ హక్కులు సాధించడానికి ఉద్యమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చనడానికి కేసీఆర్ ఉదాహరణ అని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేండ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని వివరించారు.

## 45 రోజులలో 12 కోట్ల మంది మహాలక్ష్మిల ప్రయాణం

**హైదరాబాద్, జనవరి 28 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో 'ఉచిత బస్సు ప్రయాణం' ఓ చారిత్రక నిర్ణయమని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. నాంపల్లిలోని తెలుగు వర్శిటీ బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. అయితే, 'మహాలక్ష్మి' పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 45 రోజుల్లో 12 కోట్ల మందికి పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. అనౌన్స్ మెంట్, ఎంక్వయిరీ రూమ్ ఉద్యోగాల్లో అంధులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు.ఉచిత ప్రయాణం కారణంగా మహిళలు వికలాంగులకు కేటాయించిన సీట్లలో సైతం కూర్చుంటున్నారనేది తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తించామని.. త్వరలో 2,375 కొత్త బస్సులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అవి అందుబాటులోకి వస్తే కొంత వెసులుబాటు కలుగుతుందని అన్నారు. అవసరమైతే వికలాంగుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామని సజ్జనార్ హామీ ఇచ్చారు.


# నిరంకుశ పాలన వల్లనే అధికార మార్పిడి జరిగింది

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**హుజురాబాద్, జనవరి 28 (అక్షరం న్యూస్)**

గత పాలకుల నిరంకుశ పాలన వల్లనే ఎన్నికల్లో అధికార మార్పిడి జరిగిందని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో పివి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో " ప్రజాస్వామిక పాలన" ౹ "ఉద్యమకారుల పాత్ర" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ జిల్లాల ఏర్పాటులో గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలు అనుసరించినందువల్లనే ప్రజల మధ్య కిరికిరి లు ఏర్పడ్డాయని, అవి ఇప్పటికీ మండుతూనే ఉన్నాయని అన్నారు. జిల్లాల పునర్విభజన అనేది ప్రజల ఆకాంక్ష మేరకు, అస్తిత్వాల మనుగడ కోసం, ఆత్మ గౌరవం కోసం ఏర్పడాలి కానీ గత పాలకులు జిల్లాల ఏర్పాటు సమయంలో ఆకాంక్షలను ప్రజల వినతులను, విజ్ఞప్తులను పట్టించుకోకపోలేదని అందువల్లనే సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు.

ఏ రాజకీయ నాయకుడైనా మూలాలు మరిచిపోతే మూలకు పడతామని ఆ విషయం కేసిఆర్ తెలుసుకోవాలని అన్నారు. మన ఎదుగుదలకు స్ఫూర్తినిచ్చిన వారి ప్రయోజనాలు మరిచిపోతే గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. అధికారాన్ని ప్రజల కోసం, ప్రజల అవసరం కోసం వాడాలి గాని, వ్యక్తిగత స్వార్థం కోసం కాదని ఆయన అన్నారు. అధికారం ఉన్నప్పుడు సోయి ఉండాలని, అది తప్పితే మనను వారు తప్పిస్తారని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు, జెఎసి నాయకులు ఆవునూరు సమ్మయ్య, పివి జిల్లా సాధన సమితి జేఏసీ అధ్యక్షులు భీమోజు సదానందం, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట్రాజం, పలకల ఈశ్వర్ రెడ్డి, వర్ధినేని రవీందర్ రావు, ఈదులకంటి రవీందర్ రెడ్డి, క్యాస రమేష్ ,అంతం లింగారెడ్డి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, మిడిదొడ్డి శ్రీనివాస్, పత్తి కృష్ణారెడ్డి, వివిధ మండలాలకు చెందిన జిల్లా సాధన సమితి నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## త్వరలో ఆర్టీసీ కార్మికులకు శుభవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోని 43 వేల మంది ఉద్యోగులు నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ లక్షలాదిమంది ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవ్వాల (ఆదివారం) ఆర్టీసీ కరీంనగర్ డిపో–2 లో నిర్వహించిన కరీంనగర్, ఖమ్మం రీజియన్ కు చెందిన ఉద్యోగుల కారుణ్య నియామక పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని 45 మందికి నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకంతో డిసెంబర్ 9 నుండి మహిళలందరికీ బస్సులలో ఉచితంగా ప్రయాణంతో బస్సులన్ని కిక్కిరిసి ప్రయాణంతో ఆర్టీసీ పూర్వ వైభవం వచ్చిందని ప్రయాణికుల సౌకర్యం కోసం సమర్ధవంతంగా పనిచేస్తున్న కార్మికులందరికీ అభినందించారు. మహాలక్ష్మి పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి బస్సులు, ఉద్యోగుల సంఖ్య పెంచేందుకు, కొత్త కొత్త రూట్స్ ఏర్పాటుచేసి ప్రయాణికులను సురక్షితంగా చేరవేయడానికి వెయ్యి బస్సులను కొనుగోలు చేయడం, నూతనంగా 3వేల మంది ఉద్యోగుల నియమించేందుకు చర్యలు చేపట్టి అందరి సహకారంతో ఆర్టీసీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ప్రైవేట్ అద్దె బస్సులు భాగస్వాములైనందుకు వారికి అభినందనలు తెలిపారు. కార్మికుల చిన్న చిన్న సమస్యలకు మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అన్నారు. ఆర్టీసీలోని 43 వేల మంది ఉద్యోగులు నిబద్ధత, క్రమశిక్షణతో పని చేస్తూ లక్షలాదిమంది ప్రయాణికులకు కిలోమీటర్లు ప్రయాణించి ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని అన్నారు. కొత్త బస్సులు, సిబ్బంది నియామకాలు త్వరలో చేపట్టను అంటూ తెలిపారు. ఆర్టీసీలో సంస్కరణల కోసం సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలకు త్వరలో పరిష్కారం చేయనున్నట్లు, జనవరి 31న ఆర్టీసీ కార్మికులకు మంచి శుభవార్త తెలియజేయునన్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం 45 మందికీ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.రఘునందన్ రావు, ఈడి అడ్మిన్ ఎస్ కృష్ణ కాంత్, కరీంనగర్ ఆర్ఎం ఎన్. సూచరిత, డిప్యూటీ ఆర్ ఎం లు భూపతి రెడ్డి, సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ విలాస్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య సెక్యూరిటీ ఆఫీసర్ బాపూరావు డీఎంలు, డిపో మేనేజర్లు, ఉద్యోగులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# కిచెన్ గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

## -రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి - 28 అక్షరం న్యూస్**

ల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలంలో పర్యటించి సుల్తాన్ పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ టి. భాను ప్రసాద్ రావు లతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సేవలు, అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, మధ్యాహ్నం భోజనం, కిచెన్ గార్డెన్ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న 8 గుంటల స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయల మొక్కలు, ఆకు కూరలు పెంచుతూ వాటిని పిల్లలకు పౌష్టికాహారం క్రింద మధ్యాహ్నం భోజనంలో అందించడం మంచి ఆలోచన అని, కార్యక్రమాన్ని రూపొందించిన లిజిల్లా కలెక్టర్ ను, కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న సంబంధిత అధికారులనులి అభినందిస్తున్న ట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రభుత్వ పాఠశాలలు సైతం సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్ ను ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఏ.



నరేంద్ర చారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సంతోష్ రెడ్డి, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన గ్రామం "సుల్తాన్ పూర్"

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
**-జీపి భవనం నుంచి శివపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి**
**-ఎన్నికల వరకే రాజకీయాలు, ప్రస్తుతం ప్రజా అభివృద్ధి, సంక్షేమంపైన ప్రధాన దృష్టి**
**-గత ప్రభుత్వం రూపొందించిన మంచి పాలసీలను కొనసాగిస్తాం**
**-రైతులను ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలి**
**-యువత కోసం జిల్లా కేంద్రాల్లో నైపుణ్యం శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు**
**-ఎలిగేడు మండలంలో సుల్తాన్ పూర్ గ్రామంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న**
**రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి**



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి - 28 అక్షరం న్యూస్**

సుల్తాన్ పూర్ గ్రామం మంచి అభివృద్ధి సాధించి మిగిలిన గ్రామాలకు ఆదర్శవంతంగా నిలిచిందని, పట్టుదలతో వివిధ రంగాలలో మంచి పురోగతి సాధించడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో పర్యటించి 36 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ టి. భాను ప్రసాద్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి జాతీయస్థాయిలో అనేక అవార్డులు సాధించి ఆదర్శవంతంగా నిలిచిన సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీ పాలక మండలికి, గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించారని, పాఠశాలల్లో సైతం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని, రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసి అందరూ చదివేలా చర్యలు తీసుకోవడం వంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తూ సుల్తాన్పూర్ ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే పట్టుదల ఉన్న వ్యక్తి అని, పెద్దపల్లి అభివృద్ధి కోసం ఎంత రాత్రివరకైనా వేచి ఉండి అధికారులతో మాట్లాడి పనులు సాధించగలుగుతారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవనం నుంచి శివపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి పాలన అందిస్తున్నామని, గత ప్రభుత్వం రూపొందించిన మంచి పాలసీలను తప్పనిసరిగా కొనసాగిస్తామని మంత్రి పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని, మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు మహిళలకు 10 కోట్ల జీరో టికెట్స్ జారీ చేశామని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మిగిలిన గ్యారెంటీ పథకాలను సైతం తప్పనిసరిగా అమలు చేస్తామని, పథకాల అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. పాలనలో భాగంగా ప్రజల మేలు కొరకు ఇతరులు చేసే సూచనలు తప్పనిసరిగా పాటిస్తామని, ఇటీవల నిర్వహించిన విదేశీ పర్యటనలో సైతం పారిశ్రామికవేత్తలు గత ప్రభుత్వం పాటించిన పాలసీలు కొనసాగిస్తారా లేదా అని అనుమానం తెలియజేసినప్పుడు, తప్పనిసరిగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మంచి పాలసీలను కొనసాగిస్తామని స్పష్టం చేశామని మంత్రి అన్నారు.ప్రస్తుత ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి మాత్రమే ముఖ్యమని, ఎలాంటి బేషజాలు లేకుండా ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జిల్లాలో రైతులు లాభదాయక పంటల సాగు దిశగా దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. ఐటీ పరిశ్రమలను ఆహ్వానించి, వాటి ఏర్పాటు జరిగే దిశగా అవసరమైన కృషి చేస్తామని, పరిశ్రమలు ఏర్పాటు దిశగా సైతం ప్రభుత్వం ప్రణాళికలు రూపొంది స్తుందని మంత్రి తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో వ్యవసాయధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నా మని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను వినియోగించుకుని రైతులు సైతం చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలలో మన యువకులకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారికి అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా, జిల్లా కేంద్రాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మని అన్నారు. జనవరి నెలలో సర్పంచుల పదవి కాలం ముగుస్తుందని, కరోనా కారణంగా అనేక సవాలు ఎదురవుతూ నిధుల సమస్య వచ్చినప్పటికీ సర్పంచులు పంచాయతీ పాలనలో గత 5 సంవత్సరాల పాటు మంచి కృషి చేశారని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి రైతులు అధికంగా సుల్తాన్పూర్ గ్రామంలో ఉంటారని ఇక్కడ వ్యవసాయ పనులు నిరంతరం జరుగుతాయని బాగా పంట పండుతుందని, అన్ని రంగాలలో గ్రామం మంచి అభివృద్ధి సాధించిందని అన్నారు.సుల్తాన్పూర్ పాత రోడ్డు బీటీ రోడ్డు వేయాలని, అదేవిధంగా గ్రామపంచాయతీ నుంచి శివ పల్లి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో సైతం ఐటి పరిశ్రమల అభివృద్ధి జరిగే విధంగా మంత్రి చొరవ తీసుకుని, స్థానిక యువతకు ఉపాధి లభించేలా పెద్దపల్లికి పరిశ్రమలు తీసుకుని రావాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో త్రాగునీరు విద్యుత్ సమస్యలు లేవని ఇక్కడి ప్రజలు సైతం విద్యావంతులని, పరిశ్రమల ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని అన్నారు. గతంలో ప్రారంభించిన మంచి పాలసీలను ముందుకు తీసుకుని వెళ్లాలని గ్రామ అభివృద్ధికి మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు, గ్రామ సర్పంచ్ ఏ వెంకటేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల మరణాలపై సిబిఐ విచారణ జరిపాలి

**భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలి**
**తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్**






**పెద్దపల్లి టౌన్ జనవరి 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని వివిధ పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికుల మరణాలపై సీబీఐ విచారణ జరపాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ లేబర్ యూనియన్ పెద్దపల్లి జిల్లా కార్మిక సదస్సును ఆదివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు ఈ సదస్సులో పాల్గొన్న శివరాజ్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల హత్యలు ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని వలస కార్మికులు పని చేసే చోట నిఘా పెట్టాలని అన్నారు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ కూలీ రేట్లుకు వలస కార్మికులను ఇక్కడికి తీసుకొచ్చి రాత్రి పగలు పనిచేయించుకుంటున్నారని ఆరోపించారు ఇటుక బట్టీలు రైస్ మిల్లుల్లో వలస కార్మికులతో బలవంతంగా పని చేయిస్తే పనులకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ జంగ అపర్ణ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ తెలంగాణ లేబర్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్ కారుకూరి శ్రీనివాస్ మాల పరిరక్షణ వేదిక ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షులు జంగ సాగర్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మహిళ విభాగం అధ్యక్షురాలు జగజంపుల లలిత మొగురం మీరియా తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే లకు వినతి

**పెద్దపల్లి రూరల్ జనవరి 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం లోని పలు గ్రామాల మున్నూరు కాపు కుల యువకులు కుల పెద్దలు కలిసి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సాధనలో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లను మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ కలిసి వినతిపత్రాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. దీనికి ఎమ్మెల్యే లు విజయ రమణారావు,మక్కాన్ సింగ్ లు సానుకూలంగా స్పందించి త్వరలోనే ముఖ్యమంత్రి తో చర్చించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, జిల్లా అధ్యక్షులు అనుమల మహేష్ పటేల్ , కుల పెద్దలు పూదరి కిషన్ పటేల్, దాసరి రాజేశం పటేల్, చింతపండు స్వామి పటేల్, చింతపండు శంకరయ్య పటేల్ , తోట రమేష్ పటేల్ సంఘ నాయకులుపాల్గొన్నారు.



# మాదిగ హక్కుల పరిరక్షణ సమితి గ్రామ కమిటీ ఏర్పాటు



**పెద్దపల్లి రూరల్ జనవరి 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షులు రాజమల్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంకుడు తిరుపతి ఆధ్వర్యంలో వేయడం జరిగింది. అధ్యక్షులుగా మంతెన సది, గౌరవ అధ్యక్షుడిగా ఇదినూరి మల్లేష్, ఉపాధ్యక్షులుగా జూల వెంకట, ఉపాధ్యక్షులుగా కాదశి పద్మయ, ప్రధాన కార్యదర్శిగా కాశిపాక రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా జూల రమేష్, కోశాధికారి కాదాసి చిన్న, కార్యదర్శిగా గజ్జల మహేందర్, ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెడపాక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చే పార్లమెంటు సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టాలని వారు అన్నారు. కమిటీల ద్వారా కాలయాపన చేయడం సరికాదు మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని చెప్పి పది సంవత్సరాలు గడిచిన వర్గీకరణ బిల్లు పెట్టలేదు, ఈ సమావేశాలలో బిల్లు పెట్టి మాదిగల పై ఉన్న ప్రేమను కేంద్ర ప్రభుత్వం చాటుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రజలకు అందుబాటు ధరల్లో సావిర గ్రీన్ సిటీ

**-డిటిసిపి లేఅవుట్ల అనుమతులతో కొత్త వెంచర్**
**- లేఅవుట్ పోస్టర్ ఆవిష్కరించిన నిర్వాహకులు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 28 అక్షరం న్యూస్**

ప్రజలకు అందుబాటు ధరలో అన్ని అంగులతో 6.5 ఎకరాలలో సావిరా గ్రీన్ సిటీ ఏర్పాటు చేశామని నిర్వాహకులు మైదం నాగేశ్వరరావు, మైదా వేణుమాధవ్ రావు తెలిపారు.. ఆదివారం రామగిరి మండలం కల్వచెర్ల గ్రామం లోని పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలో 6.5 ఎకరాల డీటీసీపీ , రెరా ఆమోదించబడిన నివాస లేఅవుట్ కరపత్రాలను విడుదల చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలో పూర్తి పట్టణ లేఅవుట్ సౌకర్యాలు ఇళ్ల స్థలాలు అందుబాటులో ఉన్నాయని,సావిరా గ్రీన్ సిటీ ప్రాంతంలో 33 అడుగుల బ్లాక్ టాప్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, ప్రతి ప్లాట్కి నీటి కనెక్షన్, కాంపౌండ్ వాల్ (పూర్తి లేఅవుట్), పిల్లలకి ఆట స్థలం మరియు ఇతర సౌకర్యాలతో కూడిన పార్క్, సెక్యూరిటీ రూమ్తో ప్రవేశ ద్వారంతో ఈ ప్రాంతంలో ఇది మొదటి డీటీసీపీ మరియు రెరా లేఅవుట్. , లేఅవుట్ అంతటా సీసీటీవీ కెమెరాలు మరియు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకుని మీ సొంత ఇంటి కళను సహకారం చేసుకోండని నిర్వాహకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొమ్ము నాగయ్య,బచ్చలి నరేందర్, శ్యామ్, అనిల్ కుమార్, రవికాంత్, కుడిది వేణుగోపాల్, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రశాంతంగా ముగిసిన అధికారుల సంఘం ఎన్నికలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 28 అక్షరం న్యూస్:**

రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ లోని పోలింగ్ కేంద్రం నందు సింగరేణి బ్రాంచ్ కమిటీకి మరియు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కమిటీలకు నిర్వహించిన ఎన్నికలలో ఏరియాలో పని చేస్తున్న అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియాలో మొత్తం 221 మంది అధికారులు ఉండగా 198 మంది అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు.బ్రాంచ్ కమిటీలో మొత్తం 8 పదవులు ఉండగా 39 మంది, అదేవిధంగా ఏరియా కమిటీ లో 8 పదవులు ఉండగా 17 మంది పోటీ పడ్డారని అన్నారు. దీనిలో ఏరియా కమిటీలోని కోశాధికారి పదవికి ఎన్నిక ఏకగ్రీవం అయ్యిందని, కౌంటింగ్ నిర్వహించిన తర్వాత ముఖ్య ఎన్నికల అధికారి ఫలితాలు వెల్లడిస్తారని తెలియజేశారు.



# వెల్ కం.. ప్రొఫెసర్ కోదండరాం.

**చట్ట సభల్లోకి తెలంగాణ ఉద్యమ మేధావి.**
**విద్యా శాఖ మంత్రి పదవి ఛాన్స్ !**
**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు,**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 28, అక్షరం న్యూస్.**
తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కింది.తెలంగాణోద్యమ చరిత్రలో ప్రొఫెసర్ కోదండరాం పాత్ర చరిత్రాత్మకం. తెలంగాణ సాధనలో కోట్లాది ప్రజల గుండె చప్పుడు అయ్యారు.. తెలంగాణోద్యమంలో జె.ఎ.సీ. కన్వీనర్ గా క్రియాశీలకంగా వ్యవహరించి,తెలంగాణ సాధకుడిగా కోట్లాది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రొఫెసర్ కోదండరాం ను రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలనే విభేధాలు సృష్టించి చట్ట సభల్లోకి రాకుండ అడ్డుకున్నారని కోదండరాం అభిమానుల ఆరోపణ.అయినా రాజీ లేకుండా సిద్ధాంతాలకు కట్టుబడి తెలంగాణ జనసమితి అనే పార్టీ ఏర్పాటు చేసి తన డైన శైలి లో పోరాటాన్ని కొనసాగిం చారు.సమస్యల మీద ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ క్రమం లో ఎన్నో ఒడి దుడుకుల్ని ఎదుర్కొని నిలబడ్డారు. ఓ విద్యా వేత్త,మేధావి,రాష్ట్ర అవతరణ లో కీలక పాత్ర పోషించిన పోరాట యోధుడిని ప్రభుత్వం ,అవమానాల పాలు చేసింది. తమ రాజకీయ లబ్ది కోసం తెలంగాణ ఉద్యమం లో లేని వారికి,అవకాశ వాదులకు,తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెట్టిన కే.సీ.ఆర్. కోదండరాం విషయంలో అవమానం చేశారు. ఒక నొక దశలో కనీసం కలిసేందుకు కూడ కె.సి.ఆర్.ఇష్టపడ లేదని,తనకు అపాయింట్ మెంట్ కూడ ఇవ్వ లేదని ఎన్నో సభల్లో కోదండ రాం వాపోయారు.మేధా శక్తి ఎప్పుడు మట్టి పాలు కాధు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండ రాం సేవలకు సలాం చేస్తూ ఎమ్మెల్సీ పదవి కట్ట బెట్టింధి. ఉద్యమ నాయకుడి గా ప్రొఫెసర్ సేవలను కొనియాడింది. ఎమ్మెల్సీ కేవలం మొదటి మెట్టని,త్వర లోనే విద్యా శాఖ మంత్రి భాధ్యతలు అప్ప గిస్తారనే టాక్ జోరుగా నడుస్తుంది. కోదండ రాం ఎట్టకేలకు తెలంగాణ చట్ట సభల్లోకి అడుగుపెడుతుండటం యావత్ తెలంగాణ ప్రజలకు సంతోషకర మైన వార్త గా చెప్పుకోవచ్చు

## 30న మండల సర్వసభ్య సమావేశం




**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జనవరి 28**
: మండల సర్వసభ్య సమా వేశం ఈ నెల 30న ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని ఎంపీడీవో ఎండి.హషీం తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ లు, సర్పంచ్లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు, అనంతరం మండలంలోని సర్పంచులను సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.



**హనుమకొండ, పరకాల, జనవరి 28, అక్షరం న్యూస్.**
పరకాల పట్టణంలో శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పరకాల పట్టణ సీనియర్ విలేకరి పరుశరాములు ఇల్లు దగ్ధమవడంతో విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆదివారం విలేకరి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకు పూర్ణ చారి బాధితుడికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు ఆర్ పి జయంతి లాల్, తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి బియ్యం పంపిణీ.



**హనుమకొండ, పరకాల, జనవరి 28, అక్షరం న్యూస్.**
మాదారం కాలనికి చెందిన బొట్ల శ్రీలేఖ ఇటీవల అకాల మరణం చెందడం తో మాదారం అభివృద్ధి కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గౌరవ సలహాదారులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది.అలాగే సిపిఐ నాయకులు దుప్పటి సాంబయ్య అనారోగ్యానికి గురి కావడంతో సాంబయ్యను పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న రెండు కమిటీల సభ్యులు. ఈ కార్యక్రమంలో మాదారం అభివృద్ధి కమిటీ చైర్మన్ పసుల నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నాగెల్లి సంతోష్, గౌరవ సలహా దారులు, దుప్పటి సదయ్య, గూడెల్లి సదన్ కుమార్, మంద నాగరాజు, సహాయ కార్యదర్శి గూడెల్లి నాగేంద్ర, అభివృద్ధి కమిటీ మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, దోర్నాల కుమార్, బుస్స భద్రయ్య,కోయిల రవి (డబ్బుల్ ), జిల్లెల్ల రజినీకాంత్, జిల్లెల్ల కవిరాజు, సావటి రాజేష్,బుస శివశంకర్, ఎడ్ల అరవింద్, కేతపాక చంటి, పెండిల ప్రతాప్, మారపల్లి రవి, పసుల నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.


## సమ్మక సారలమ్మ మొక్కులు తీర్చుకున్న పరకాల ఎమ్మెల్యే రేగూరి.





**హనుమకొండ, పరకాల, జనవరి 28, అక్షరం న్యూస్.**
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ఆదివారం మేడారంలోని సమ్మక్క సారక్క వనదేవతలను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దేవతలు సమ్మక్క, సారలమ్మ ఆశీస్సులు తెలంగాణ ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అమ్మవార్ల దీవెనలు ప్రజల ఆశీస్సుల వల్లే తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పరకాల నియోజకవర్గ ప్రజల కృషి అమ్మవార్ల కటాక్షం వల్ల తాను శాసనసభ్యునిగా కొనసాగుతున్నానని తెలిపారు. పరకాల నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా సమ్మక్క సారక్కల దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ కేసముద్రం మండల నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 28/అక్షరం న్యూస్:-**
కేసముద్రం మండల కేంద్రంలోని సీతారామ దేవాలయంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో ఈ నెల 22న మండలంలోని వివిధ గ్రామాల్లో అయోధ్య బాల రాముడి అక్షతల వితరణ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని ఆదివారం నాడు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మానుకోట జిల్లా కార్యదర్శి పింగిలి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు..రాములవారి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ముందున్న మనం" రామభక్తి నుండి దేశభక్తి"గా మార్చుకొని హిందువుల ఐక్యతకై పాటుపడాలని సూచించారు.అనంతరం కేసముద్రం మండల విశ్వహిందూ పరిషత్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా బాణాల నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా తాడూరి ఉమేష్ శర్మ,కోశాధికారిగా అల్లం నిరంజన్,సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్ సంతోష్, బానోత్ మోహన్,మొక్క సందీప్,గుగులోతు వీరన్న, ప్రచార కార్య దర్శిగా బాల్ మోహన్,కమిటీ సభ్యులుగా గాదె శ్రీనివాస్,దొమ్మటి దేవేందర్, కొనకంటి మహేందర్ రెడ్డి,పరకాల కుమార్,మహేశ్వరం వేణుమాధవ్,కోయగూరి జనార్దన్ రెడ్డి, హరిదాస్,వేణు,గుగులోత్ రాములు,అంబాల భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..హిందూ ధర్మ పరిరక్షణకై అహర్నిశలు కృషి చేస్తామని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టే వివిధ కార్యక్రమాలు అన్నింటినీ మండలంలోని వివిధ గ్రామాలకు అందేలా కృషి చేస్తామని బాధ్యతాయుతంగా పనిచేస్తామని పేర్కొన్నారు.(వి హెచ్ పి)మానుకోట జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.1992 లో కేసముద్రం నుండి కరసేవకు అయోధ్య వెళ్లిన లింగాల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఓలం శ్రీనివాస్,ఓమా సంతోష్,కందాలం వాసుదేవా చార్యులు,ఆయా గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## మున్నూరు కాపు సభ్యులంతా కలిసికట్టుగా ఉండాలి

**- సంఘ కార్యదర్శి చందా గోపి**



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 28/అక్షరం న్యూస్:-**
మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ,ఆర్థిక పరిపుష్టి సాధించాలనే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘ కార్యదర్శి,మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి అన్నారు.ఆదివారం నాడు కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలోని ఎంకే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో సంఘం యొక్క 21వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంఘం అధ్యక్షులు నీలం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంఘ సభ్యుల ఆర్థిక తోడ్పాటుతో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆయన సంఘ సభ్యులకు సూచించారు. వచ్చే రెండు మూడు నెలల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు ఫంక్షన్ హాల్ మరియు సంఘానికి సంబంధించి కొన్ని కీలక తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వద్దిరాజు దేవేందర్,ప్రధాన కార్యదర్శి కమటం స్వామి,కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం,గౌరవ సలహాదారులు రావుల మురళి,దామర కొండ ప్రవీణ్ కుమార్,గనే యాదగిరి,జిల్లా యువజన అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్,ఉపాధ్యక్షులు సుందర్ వెంకన్న,నూకల వెంకటేశ్వర్లు,కమటం పెద్ద స్వామి,సహాయ కార్యదర్శులు మామిడి శోభన్, ముత్యాల శివకుమార్,పిన్ని రాము,కమటం శ్రీధర్,లక్కాకుల సత్యనారాయణ,తోట నాగయ్య కొంతం శ్రీనివాస్,రావుల వెంకటేశ్వర్లు,గుండు దామోదర్,తోట మధు,మాజీ అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్,బండి ప్రభాకర్,గొట్టం ఏకాంతం,కమటం శ్రీనివాస్,కూన భద్రాద్రి,పూజల సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తన తో మెలగాలి.

**పరకాల ఏసిపి కిషోర్ కుమార్.**



**హనుమకొండ, పరకాల, జనవరి 28,**
శనివారం రోజున పరకాల ఏసిపి కార్యాలయంలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఏసిపి కిషోర్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నేర ప్రవృత్తిని విడిచి పెట్టి సామాన్య పౌరులుగా ఉండాలన్నారు. నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

## 150 మంది విద్యార్థిని విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా అధ్వర్యంలో ఆదివారం రామగుండం, ఎన్. టి. పి. సి, టి వి గార్డెన్ లో రామగుండం మండల విద్యార్థులు సుమారు 150 మందికి బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు.టీవీ గార్డెన్ లో ఈ పరీక్ష ఉదయం 09 గంటల నుండి మొదలై సాయంత్రం 07 గంటల వరకు నిర్వహించారు. ఈ పరీక్షలో పిల్లల నైపుణ్యం, పంచేస్, కిక్స్, బ్యాలన్స్, కంట్రోల్, శెటింగ్ లపై ఎగ్జామ్ చేసి వారి నైపుణ్య ఆధారంగా బెల్ట్ లను నిర్ధారించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, శిక్షణ పొందుతున్నవిద్యార్థులు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడానికి మహిళలకు కరాటే శిక్షణ చాలా ముఖ్యమని, కరాటే ఆత్మరక్షణతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తూ ఆరోగ్యంగా ఉండేలా ఉపయోగపడుతుందని తెలిపారు. సురేష్ మాస్టర్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు కరాటేలో బెల్ట్ లను సాధించడం జరుగుతుందన్నారు కాగా ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా విక్టరీ షోటోకాన్ కరాటే వ్యవస్థాపకులు రంగు మల్లికార్జున్ గౌడ్, కో ఆర్డినేటర్ గా సదా శివుడు వ్యవహరించగా , పెద్దపల్లి చీఫ్ ఒడ్డేపల్లి సురేష్, రామగుండం ఇన్స్ట్రక్టర్ ముక్కెర చంద్రశేఖర్, ఎన్ టి పి సి ఇన్స్ట్రక్టర్ బోయపోతు రాము, బసంత నగర్ ఇన్స్ట్రక్టర్ ఓర్సు లక్ష్మణ్, సీనియర్ బ్లాక్ బెల్ట్ చెట్టి రమేష్,ఇష్రత్ బైగ్ (ఆర్మీ) ,%జ%. నవీన,%న%. మహేష్,%ఎష్ట్ర%. రాజశేఖర్ పీఏటి అంతర్గం శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ లను ఇబ్బందుల్లో పడేసింది

**గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి**
**తెలంగాణలో 10 పార్లమెంట్ స్థానాలు గెలవడం ఖాయం..**
**మండలంలో పర్యటించిన ఎంపీ బండి సంజయ్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 28 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సర్పంచ్ లను ఇబ్బందుల్లో పడేసిందని, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలంలో ఎంపీ బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని కొప్పూరు గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి 10 పార్లమెంట్ స్థానాల్లో బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు గత ప్రభుత్వం నయా పైసా చెల్లించలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులకు బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. కొప్పూరు లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి రూ .20 లక్షలతో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గండాడి కృష్ణారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, దొంగల కొమురయ్య, గుండెల్లి సదానందం, ఆలయ చైర్మన్ కాసం రమేష్ గుప్తా, శ్రీ రామోజీ శ్రీనివాస్, అంబీర్ కవిత,మాడుగుల దయాకర్, బైరి సదానందం, గద్ద సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్గా నియమితులైన టీ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఎన్టిపిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన రామగుండం ట్రాఫిక్ సిఐ గా పని చేశారు. శనివారం రాత్రి జరిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ల బదిలీల నువ్వ భాగంగా ఆయనకు రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ జరిగింది. రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ను ఐజి విభాగానికి అటాచ్ చేశారు. రామగుండం సర్కిల్ విభాగంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడే విషయంలో అని రకాల చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే గొప్ప దేవాలయాలు

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు







మంచిర్యాలబ్యూరో,జనవరి28,( అక్షరం న్యూస్) :ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే గొప్ప దేవాలయాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ లో ఆదివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాహుల్,మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరయ్యారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే దేవాలయాలు అని అన్నారు.కాగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి మంచి ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.దాంతో జిల్లాలో అంగన్వాడి,విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా ప్రతి15 రోజులకు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని,సంబంధిత అధికారులు,సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఆ నేపథ్యంలోనే విద్యా వాలంటీర్లు,పారిశుద్ధ్య సిబ్బంది,అదనపు సిబ్బంది నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని,పారిశుద్ధ్య చర్యలు నిమిత్తం గ్రామపంచాయతీలు,పురపాలక సంఘ నుంచి సర్దుబాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.ముఖ్యంగా విద్యార్థులు,ఉపాధ్యాయుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బియ్యం,సరుకులు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అలాగే జిల్లా పరిధిలో సమస్యల పరిష్కారానికి అవకాశం ఉన్న అంశాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పాఠశాలల రక్షణ నిమిత్తం ప్రహరీ గోడ,అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని,డ్రాప్ అవుట్ విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.నేడు రాష్ట్రంలో,దేశంలో అనేక ఉన్నత స్థాయి పదవులను ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వారేనని అన్నారు.జిల్లాలో డ్రాప్ అవుట్,బాల కార్మికులు లేకుండా బాల బాలికలు పాఠశాలలకు వచ్చేందుకు100 శాతం మద్దతు అందిస్తామని ప్రకటించారు.ఆదర్శ పాఠశాలలలో అధునాతనమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల విద్య బోధన పరిణామాలను మరింత అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు మాట్లాడుతూ.. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ప్రథమ ప్రాధాన్యత గురువులకు ఇవ్వడం జరిగిందని,భావితరాల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు.విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తాత్కాలికంగా పరిష్కార మార్గాలు చూపడంతో పాటు శాశ్వత పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రసంగించారు.ఆ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రహరీ గోడ,మూత్రశాలలు,గేట్లు ఇతర సదుపాయాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అయితే మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని194 పాఠశాలలలో అన్ని సదుపాయాలను జూన్ మాసంలోగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సంబంధిత చర్యలపై మార్చి నెల నుంచు పరిశీలించడం జరుగుతుందని వ్యాఖ్యానించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడ,మూత్రశాలలు,స్టాఫ్ రూమ్,రెస్ట్ రూమ్,ఇతరత్రా అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఉపాధ్యాయులు,పాఠశాలల సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని,సమాజంలో ఉన్నతమైన బాధ్యత కలిగిన పాత్ర ఉపాధ్యాయులు పోషించాలని,శాస్త్రీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.అటుపిమ్మట ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ..317 జిఓను దశల వారీగా అమలు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో వసతులు,సిబ్బంది కొరతను పరిష్కరించాలని,మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించే విధంగా అవసరమైన సామాగ్రి,సదుపాయాలను సమకూర్చాలని కోరారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా రాష్ట్ర,జాతీయస్థాయిలో అనేకమంది విద్యార్థులు క్రీడారంగంలో రాణించి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లాలో బాల కార్మికులు లేకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆ కార్యక్రమంలో లక్షెట్టిపేట,దండేపల్లి మండల విద్యాధికారి నరేందర్,పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం నాయకులు హన్మండ్లు, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, నగునూరి అర్చన, రాజేష్, కందుల తిరుపతి,పిఈటి సంఘ నాయకులు గోపాల్,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి స్వప్న,ప్రతినిధి శ్రీనివాస్,గంగాధర్,సెక్టోరల్ అధికారి చౌదరి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో విజయం సాధిస్తాం..

ఫిబ్రవరి 4 న బీఆర్ యస్ వైరా నియోజకవర్గ సమావేశం..
పాల్గొనున్న బీఆర్ యస్ రాష్ట్ర అగ్రనేతలు..
నియోజకవర్గ సమావేశం లో మదన్ లాల్...





**ఖమ్మం/ వైరా జనవరి 28 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి 4 న వైరా లో నిర్వహించడం జరుగుతుందని వైరా మాజీ శాసనసభ్యులు ,వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ ఇంచార్జ్ బాణోత్ మదన్ లాల్ అన్నారు. ఆదివారం వెలో అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న మిట్టపల్లి ఫంక్షన్ హాల్లో వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు పెట్టాలని బీఆర్ యస్ పార్టీ ఆదేశాలు ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి 4న వైరా లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర అగ్రనేతలతో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు పలువురు అగ్రనేతలు జిల్లా నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు శాసనసభ ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో పుడ్చుకంటామని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరు పోటీ చేసిన వారి గెలుపులో వైరా నియోజకవర్గ నుంచి భారీ మెజార్టీని ఇస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని తెలిపారు కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా నేను బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి కష్టాల్లో పాలు పంచుకుంటుందని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా కార్యకర్తల ముందుకు చాగాలని అధైర్య పడవద్దని ధైర్యంగా పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తోట నరసయ్య కుటుంబాన్ని పరామర్శించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో ఇటీవల మరణించిన తోట నరసయ్య కుటుంబాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా తోట నరసయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మాట్టా రాగమయి ఓదార్చి ధైర్యం చెప్పారు. అమే వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పాలేరుపై తేనెటీగల దాడి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జనవరి 28:ఓ వ్యక్తి వద్ద పాలేరుగా పనిచేస్తున్న వ్యక్తిపై తేనెటీగలు దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఖిలాషా పురం గ్రామానికి చెందిన కొత్తపల్లి గట్టయ్య రఘునాథపల్లి గ్రామానికి చెందిన కావటి యాదగిరి వద్ద గత కొంతకాలంగా గొర్రెలను కాస్తూ పాలేరుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో కావటి యాదగిరికి చెందిన నాలుగు గొర్రెలు తప్పి పోగా వాటిని ఆదివారం ఉదయం గట్టయ్య వెతికే క్రమంలో రఘునా థపల్లి గ్రామ శివారు కంచనపల్లి రోడ్డు వైపు గల వాయినాల కుమారస్వామి వ్యవసాయ బావి వద్దకు చేరుకొగానే అకస్మాత్తుగా వచ్చిన తేనెటీగలు ఒక్కసారిగా అతనిపై దాడి చేయడంతో అతను దిక్కుతోచని స్థితిలో యజమాని కావటి యాదగిరికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే ఆయన 108 కు, పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న యాదగిరి స్థానికుల సహాయంతో మంటలను రాజేసి తేనెటీగల వైపు వెళ్లగా తేనెటీగలు కావటి యాదగిరి పై కూడా దాడి చేసాయి. దీంతో అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు,108 అంబులెన్స్ అక్కడికి చేరుకోని తేనెటీగల దాడికి గుర్రె చెట్ల పొదల్లో పడిపోయిన గట్టయ్యను, యాదగిరిని అంబులెన్స్ లో జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

## జక్కంపూడిని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు...

**ఖమ్మం/ తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం బిల్లుపాడులోని ఆయన నివాసంలో జక్కంపూడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, సామినేని రామ అప్పారావు, తదితరులు ఉన్నారు.



## రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసిన యువ నాయకులు అడపా అనీల్ చౌదరి...







**ఖమ్మం/ తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనీల్ చౌదరి కలిశారు. ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ రాజకీయాల్లో అనేక అనుభవం ఉన్న మంత్రి తుమ్మల నాయకత్వంలో జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నున్న రామకృష్ణతో కలిసి మంత్రిని కలిసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తల్లాడ మండల నాయకులు ఉన్నారు.

## కొరివిలో వీరభద్రస్వామిని దర్శించుకున్న సైదులునాయక్ బృందం..

**ఖమ్మం/ వైరా జనవరి 28 (అక్షరంన్యూస్)**

మహబూబాబాద్ జిల్లాలో ప్రముఖపుణ్యక్షేత్రమైన కొరివిలో వీరభద్ర స్వామిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాధావత్ సైదులు నాయక్ బృందం ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రస్వామి వారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సైదులు నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వార్డ్ మెంబర్ గుగులోతు నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీను, మంగ్యా, బాసు, తదితరులు ఉన్నారు.

## నేడు మండలానికి మంత్రి పొన్నం రాక



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 28 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి నేడు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊసకోయిల ప్రకాష్, కొత్తకొండ ఆలయ మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముల్కనూర్, బొల్లోనిపల్లి, గట్ల నర్సింగాపూర్, చంటయ్యపల్లి, రసూల్ పల్లి, మల్లారం తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తుండడంతో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా స్వాగత ఏర్పాట్లు చేశారు.

## మంగీలాల్ నాయకుడు కాదు..ప్రజా సేవకుడు ...

- చీమ్లా తండా చిన్నది.. ప్రగతిలో పెద్దది...
- అడగకుండానే ప్రజలకు రెండు గుంటల భూమి విరాళం...
- సర్పంచ్ భూక్య మంగీలాల్ సేవలు ఆదర్శప్రాయం...



మహబూబాబాద్/మహబూబాబాద్/జనవరి 28/అక్షరం న్యూస్:- నేటి సమాజంలో నాయకుడంటే నలుగురిని వెంటే వేసుకుని అధికారాన్ని చలాయిస్తూ ఉండటం తరచూ చూస్తూనే ఉంటాం.కానీ నాయకుడంటే ప్రజల సమస్యలను తీరుస్తూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ ముందుకెళుతున్నాడు.అడగందే అమ్మైనా అన్నం పెట్టదు,అలాంటిది ప్రజలు అడగకుండానే నా సొంత భూమిని గ్రామ అభివృద్ధికి ఉపయోగపడాలని విరాళంగా ఇచ్చిన మనసున్న మారాజు.వారు ఎవరో కాదండోయ్ కురవి మండలం నేరేడు గ్రామ పరిధిలోని చీమ్లా తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య మంగీలాల్.ఈయన సేవలపై ప్రత్యేక కథనం...చీమ్ల తండా గ్రామపంచాయతీ చిన్నది కానీ ప్రగతిలో పెద్దది.గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చిన తానున్నానంటూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తీర్చేవాడు.గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను చేయించి మండలంలోని మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.మంచికి మంచిగా నడుచుకుంటూ నలుగురికి సర్పంచ్ అంటే భూక్య మంగీలాల్ లాగానే ఉండాలని నిలుస్తున్నాడు.సర్పంచిగా తన పదవీ బాధ్యతలను స్వీకరించిన అనాదికాలంలోనే గ్రామాన్ని సుందర వనంగా తీర్చిదిద్ది ఎన్నో అవార్డులు ప్రశంసలు అందుకుంటున్నారు.వృత్తిరీత్యా గ్రామీణ వైద్యుడిగా ప్రజలకు చికిత్సనందిస్తూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ,గత బారాస ప్రభుత్వ హాయాంలో చీమ్లాతండా గ్రామ పంచాయతీకి ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికయ్యిన మొట్టమొదటి వ్యక్తిగా రికార్డును కూడా దక్కించుకున్నారు.అలాగే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నూతన గ్రామ పంచాయితీ కార్యాలయం మంజూరు,సీసీ రోడ్లు,డ్రైనేజి కాలువలు,వైకుంటదామం,డంపింగ్ యార్డ్,నర్సరీ ఇతర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేందుకు యువత గ్రామ ప్రజలు అందరిని కలుపుకుపోయి తన వంతు కృషి చేసేవాడు.ఇలాంటి వైద్యుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.సొంత లాభం కొంత మానుకొని తన సొంత ఆస్తిని గ్రామానికి విరాళం ఇవ్వడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంగీలాల్ అన్న నీ వేంటే మేమన్న అంటూ నినాదాలు పలుకుతున్నారు.మంగీలాల్ సేవలు గ్రామానికే పరిమితం కాకుండా మండల వ్యాప్తంగా వ్యాప్తి చెందేలా అధికారులు దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కోరుతున్నారు.....



# ఈసాల తక్కల్లపల్లిలో అంగన్వాడి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు ప్రజా పాలన అందిస్తుందని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారుపెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల ఈశాల తక్కలపల్లి గ్రామ సర్పంచ్ ముఖ్య రాజకుమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈసాల తక్కల్లపల్లి అంగన్ వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం ప్రకృతికి విరుద్ధంగా జల యజ్ఞం పేరుతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు ధనయజ్ఞంగా మారిందని ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు తలెత్తడంతో బ్రిడ్జి కృంగి పోయిందని, దీంతో రైతాంగానికి సాగు నీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. నిల్వ ఉన్న నీటిని పూర్తిగా దిగువకు విడుదల చేసి రైతుల కళ్ళల్లో కన్నీరు మిగిల్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎస్ ఆర్ ఎస్ పి ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రత్యేక నిధులను కేటాయించి ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నూతన విద్యుత్ కర్మకారాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ రామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్ర స్వామి, సింగిల్ విండో చైర్మన్ భయపు మనో రెడ్డి,ఉప సర్పంచ్ కోల శివయ్య, బసంత్ నగర్ ఎంపీటీసీ పాత రవీందర్, పొట్యూర్ ఎంపీటీసీ గంగాధర్ రమేష్, మాజీ సర్పంచ్ పర్సవేని శ్రీనివాస్, వేములూర్ మాజీ సర్పంచ్ పొన్నం సత్తయ్య, వార్డ్ మెంబర్ సంతపురి సాలమ్మ, బైరిది శారద రామకృష్ణ, తుంగ భాగ్యలక్ష్మీ నరసయ్య, సాయిదా బేగం రఫిక్, పొన్నాల లక్ష్మణ్, మంత్రి రాంచందర్, ఒడ్నాల లతా మల్లేశం,బాల్సాని సదయ్య గౌడ్,ఫెసరీ మాలతి,నేరెళ్ల సంజీవ్,నెరవేట్ల విజయకుమార్, పాలకుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు అశోక్, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్, సురేష్, తక్కలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నగేష్, రాజు, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు శ్రీనాథ్, తిరుమల్, శ్రావణ్, వాసుదేవరావు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# మంత్రి రాకడేమో గాని మందిని పరేషాన్ చేస్తున్న పోలీసులు.

**మొట్టమొదటిసారిగా రామగుండానికి వస్తున్న మంత్రి కి సన్మానం.**
**సాయంత్రం సన్మానానికి మధ్యాహ్నం నుండే పోలీసుల హడావుడి ఎక్కడిదారులు అక్కడనే మూసివేశారు ట్రాఫిక్ ఇబ్బందులు ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసిన పోలీసుల అత్యుత్సాహం సిపి ఆదేశాల ఎమ్మెల్యే ఆదేశాల్లో తెలియదు కానీ మంత్రి రాక సందర్భంగా జనాలు పరేషాన్. మార్కండేయ కాలనీ రోడ్డు బ్లాక్.**
**రోడ్డు మధ్యలోనే మంత్రికి సన్మానం.**
**ఈ వింత ఎన్నడూ చూడని రామగుండం ప్రజలు.**
**రామగుండం ప్రజాప్రతినిధి తీరుపై పోలీసుల అత్యుత్సాహంపై ప్రజల నిలదీత.**








**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 28/అక్షరం న్యూస్:**

స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇబ్బంది కలగకుండా కాన్వాయ్ వెళ్లాలని ఆదేశించినప్పటికీ ఆదేశాలు మంత్రి శ్రీధర్ బాబు రాక సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజాప్రతినిధి బ్రేక్ వేశారు అడుగడుగునా పోలీస్ బలగాలు ఏర్పాటుచేసి పోలీస్ ఇన్నోవా వాహనాలను అడ్డంపెట్టి సిఐలను ఎస్ఐలను బందోబస్తుగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టించి జనాలను నానా ఇబ్బందులు గురి చేశారు ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మొట్టమొదటిసారిగా రామగుండం నియోజకవర్గం లో పర్యటించనున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సన్మాన కార్యక్రమం మార్కండేయ కాలనీ రోడ్డును బ్లాక్ చేసి రోడ్డు మధ్యలోనే వేదికను ఏర్పాటు చేసి ఎన్నడు ఎవరు చేయని విధంగా రోడ్లను బ్లాక్ చేసి సన్మానం చేసే కార్యక్రమం మొదలుపెట్టిన ఘనత స్థానిక ఎమ్మెల్యే కె దక్కుతోందని ప్రజలు నానా విధాలుగా చర్చించుకుంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుండే పోలీసులు గోదావరిఖని పట్టణ ప్రధాన ప్రాంతాలను బారికేడ్ లు రూప్ వే రామగుండం కార్పొరేషన్ టి జంక్షన్ వద్ద ఏర్పాటుచేసి రాజేష్ థియేటర్ సమీపంలో పోలీసు వాహనాలను మార్కండేయ కాలనీ దుర్గా నగర్ ఇందిరానగర్ గౌతమ్ నగర్ వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా పెట్టి అత్యవసర పరిస్థితుల్లో హాస్పటల్ కి వెళ్లే వారిని కుటుంబంతో ఫ్యామిలీతో వెళ్లే వాహన దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సన్మానం సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజాప్రతినిధి అత్యుత్సాహం చూపడం పట్ల ప్రజలను ఇబ్బందికి గురి చేయడం వల్ల తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారు. గతంలో మంత్రి కేటీఆర్ సీఎం కేసీఆర్ వచ్చిన సందర్భంగా జనాలను ఎప్పుడు గాని ఇబ్బంది పెట్టిన దాఖలాలు కనిపించలే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి శ్రీధర్ బాబు మొట్టమొదటిసారిగా రామగుండం నియోజకవర్గానికి రావడం పోలీసులు స్థానిక ప్రజాప్రతినిధి అత్యుత్సాహం చూపి జనాలను ఇబ్బందులకు గురిచేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లయితే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని కొత్తగా మార్కండేయ కాలనీ రోడ్డును బ్లాక్ చేసి జనాలను ఇబ్బందికి గురి చేసే విధంగా మంత్రి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాలలో ఇబ్బంది పెట్టాలని ఆదేశాలు సిపి మేడం ఇచ్చిందా లేక స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారా అనే దానిమీద ప్రజలు నానా విధాలుగా చర్చించుకుంటున్నారు. రామగుండం నియోజకవర్గం లోని బసంత్ నగర్ బి పవర్ హౌస్ ఎన్టిపిసి మేడిపల్లి క్రాస్ రోడ్ ఎఫ్సీఐ క్రాస్ రోడ్ రామగుండం కార్పొరేషన్ టి జంక్షన్ వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూలమాలలతో బాణాసంచా పేలుస్తూ క్రేన్ పై భారీ గజమాలతో మంత్రి రాక కోసం స్వాగతం పలికేందుకు మధ్యాహ్నం నుంచి రాత్రి 8 గంటల దాకా వేచి చూస్తూ అటు పోలీసులు ఎటు కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం జనాలను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉండడం పట్ల రామగుండం ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 28/అక్ష రం న్యూస్:**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికల్లో గెలిచిన తర్వాత తనకు వచ్చే వేతనంలో కేవలం రూపాయి మాత్రమే తీసుకొని మిగిలిన మొత్తం వేతనాన్ని పేద ప్రజలకు ఖర్చు చే స్తానని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీలో భాగంగా గాంధారి మండల కేంద్రంలోని స ర్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ ఇటీవల మరణించగా ఆదివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నేనున్నానంటూ వారిలో భ రోసా కల్పిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్ర కారం తన మొదటి వేతనంలో రూపాయి మాత్రమే తీసుకొని మిగిలిన మొత్తం వేత నంతో పాటు తన సొంత డబ్బులతో వెంక ట్ కుటుంబ సభ్యులకు ఇల్లు కట్టిస్తానని ప్ర కటించారు మృతుని కుమార్తె డిగ్రీ చదువు తున్నందున ఆమెకు కూడాఉద్యోగం కల్పిం చే బాధ్యత తనదేనని ఈ సందర్భంగా కు టుంబ సభ్యులకు హామీఇచ్చారు ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంటగాంధారిమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తది తరులు ఉన్నారు



## మంత్రి శ్రీధర్ బాబుకు ఎన్టిపిసి లో ఘన స్వాగతం



జ్యోతి నగర్ జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు ఆదివారం రాత్రి ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఘన స్వాగతం లభించింది. గోదావరిఖని పర్యటనకు వచ్చిన ఆయన బాగా పొద్దుపోయాక ఎన్టిపిసికి చేరుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ తకుర్ ఆధ్వర్యంలో బిఫోర్ ఓస్ గడ్డ వద్ద నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించారు. మేడిపల్లి సెంటర్లో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి ఆయనను సన్మానించారు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం ఆయన ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనక్ ప్రసాద్ కొలిపాక సుజాత ఆసిఫ్ పాషా మడిపల్లి మల్లేష్ అబ్దుల్లా రహీం బేబీ శ్రీనివాస్ ధర్మపురి కొలను వెంకటరెడ్డి ఎస్ శంకర్ బాపు మంద రమేష్ సాగర్ రెడ్డి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# వనదేవతలను దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే. రేవూరి. దంపతులు





**వరంగల్ జిల్లా/ ములుగు / మేడారం/ అక్షరం న్యూస్ :**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు మేడారంలోని శ్రీ సమ్మక్క సారక్క వనదేవతలను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నాడు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ'గిరిజన ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు తెలంగాణకు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నానని అన్నాడు. అమ్మవార్ల దీవెనలు ప్రజల ఆశీస్సుల వల్లే తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పరకాల నియోజకవర్గ ప్రజల కృషి అమ్మవార్ల కటాక్షం వల్ల తాను శాసనసభ్యునిగా కొనసాగుతున్నానని పరకాల నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా సమ్మక్క సారక్కల దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నాడు.

## అథ్లెటిక్స్ అడ్డా గా మారుతున్న ఓదెల మండలం



ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్ )

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ టి పి సి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఓదెల మండలానికి చెందిన విధ్యార్థులు విజయ దుందుభి మోగించారు...జరిగిన 26 క్రీడా విభాగాలలో ఏకంగా 9 బంగారు పతకాలు మరో మూడు సిల్వర్ మెడల్స్ తో అత్యుత్తమ ప్రతిభ చూపారు....పతకాలు గెలిచిన ఓదెల మండల విధ్యార్థులు

యూ 12 బాయ్స్ 100 మీగోల్డ్ ఎం.అజయ్ కుమార్ జిల్లా పరిషత్ కనగర్తీ
ఉ 12 బాయ్స్ లాంగ్ జంప్ గోల్డ్ .అజయ్ కుమార్ కనగర్తీ
ఉ 12 బాయ్స్ 400మీ గోల్డ్ అజయ్ కుమార్ కనగర్తీ
12 బాయ్స్ 600మీ గోల్డ్ .అజయ్ కుమార్ కనగర్తీ
ఉ 8 గర్ల్స్ లాంగ్ జంప్ సిల్వర్ దామ జయ శ్రీ కనగర్తీ
ఉ 12 గర్ల్స్ షాట్ పుట్ సిల్వర్ పెర్క హర్షిత కనగర్తీ

ఉ 8 బాయ్స్ 300 మీ గోల్డ్ .సుషిత్ కొలనూర్
ఉ 12 గర్ల్స్ షాట్ పుట్ గోల్డ్ %=%.సౌమ్య కొలానూర్
ఉ 12 గర్ల్స్ 400 గోల్డ్ %ఖ%.కీర్తన కలనూర్
ఉ 12 గర్ల్స్ 600 గోల్డ్ అక్షిత కొలనూర్
ఉ 12 బాయ్స్ 100 మీ గోల్డ్ . హర్శిత్ కొలనూరు
ఉ 14 బాయ్స్ 400 మీ సిల్వర్ %=%. వరుణ్ తేజ్ కొలనూర్

పతకాలు సాధించడం లో శిక్షణ ఇస్తున్న కనగర్థి పి ఈ టి విష్ణు ను కొలనూరు పి ఈ టి ప్రణయ్ కుమార్ ల ను ఎంఈఓరాజయ్య .కనగర్తీ హెచ్ఎం రమేష్ కొలనూర్ హెచ్ఎం నిట్టూరి యేసు దాసు అభినందించారు.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 28/ అక్షరం న్యూస్ :**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటిలోని పుప్పాల్ గూడలో శ్రీ మల్లన్న జాతర పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. కుర్మ సంఘం అధ్యక్షులు భిక్షపతి, గుట్టమీది నరేందర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కమీషనర్ ఫాల్గుణ్ కుమార్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, అధ్యక్షులు శ్రీరాములు, మైనార్టీ అధ్యక్షులు గుట్టమీది నరేందర్, రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, రాఘవేందర్, మైనారిటీ అధ్యక్షులు బషీర్, జైరాజ్, రాఘవేంద్ర గుట్టమీది, లక్ష్మిశ్రీ, , దిలీప్, రాజేంద్ర ప్రసాద్, కీర్తిలత, శివగంగ. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి హయాంలో జర్నలిస్టుల కల నెరవేరేనా.....?

## పదేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులు...
## స్వరాష్ట్రంలో నెరవేరని జర్నలిస్టుల కల...

**ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్)**

స్వరాష్ట్రంలో స్వప్నం నెరవేరక బంగారు తెలంగాణలో భవిత్యం కానరాక ఇళ్ల స్థలాల కోసం పదేళ్లుగా కళ్ళు కాయలు చేసుకుని ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల రేవంత్ రెడ్డి హయాంలో నెరవేరుతుందా..? తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూధినా జర్నలిస్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఇప్పుడైనా తమ కల నెరవేరుతుందా అని తెలంగాణ గడ్డపై కొత్తగా కొలువు తీరబోతున్న కాంగ్రెస్ సర్కార్ పై జర్నలిస్టులు ఆశగా ఎదురుచూస్తున్నారు జర్నలిస్టులు.... ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన జర్నలిస్టుల బతుకులు స్వరాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్య అయ్యాయని చెప్పాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులు అంటే ఒక గౌరవం, ఒక విలువ బాగుండేది. జర్నలిస్టుల అభిప్రాయాలను గౌరవిస్తూనే వారు వార్తల రూపంలో వేలెత్తి చూపే అంశాలను పరిగణలోనికి తీసుకునేవారు గత పాలకులు. జర్నలిస్టులు నోరు తెరిచి ఇది మా సమస్య అని చెప్పుకోవలసిన పరిస్థితి ఉండేది కాదు. ఒకవేళ నోరు తెరిచి అడిగితే ఆలస్యంగానే సరే వారి సమస్యలను పరిష్కరించే వారు గత పాలకులు. కానీ స్వరాష్ట్రంలో జర్నలిస్టుల బతుకులు పూర్తిగా మారిపోయాయి ఎంతగా మారిపోయాయి అంటే పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తెలంగాణ ఉద్యమం ఉ వ్వెత్తున సాగుతున్న సమయంలో ఉద్యమానికి ఊపిరి లూధియారు తెలంగాణ జర్నలిస్టులు ..గల్లీలో మొదలైన ఉద్యమాన్ని ఢిల్లీ దాకా దాటించింది జర్నలిస్టులే. తెలంగాణ ఉద్యమానికి ప్రపంచానికి చాటడంతో పాటు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ స్వప్నాని సహకారం చేసేలా చేశారు జర్నలిస్టులు. అయితే ఇందుకు కారణం లేకపోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో సాయం జరగడం లేదు. కనీసం సొంత రాష్ట్రం ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని ఆశించారు తెలంగాణ జర్నలిస్టులు.. ఈ కారణంగానే జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు... ఉద్యమానికి ఊపిరి లోది ప్రపంచానికి చాటారు...ఫలితంగా 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల కోట్లాదిమంది తెలంగాణ ప్రజానీకంతో పాటు జర్నలిస్టులు ఎంతో సంబరపడ్డారు. కానీ అనుభవం అయితే తప్ప అన్నట్లుగా స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టులకు తత్వం బోధ పడలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పాలకులు అవలంబించిన నియంత్రత్వ పోవడలతో జర్నలిస్టుల బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తూతు మంత్రముగా ప్రభుత్వ మంజూరు చేసిన హెల్త్ కార్డులు పనిచేయక... ఇళ్ల స్థలాల సమస్య నెరవేరక ఆర్థిక సమస్యలతో అర్ధాకరితో తణుకు చాలించిన జర్నలిస్టులు కోకొల్లలు అదేవిధంగా ప్రెస్ మీట్లలో కూడా అనేక విధాల అవమానాలు పాలైన జర్నలిస్టులు ఎందరో..



లికరోనా వేల ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన జర్నలిస్టులు..లి

ప్రపంచవ్యాప్తంగా కరోనా కల్లోలం సృష్టిస్తున్న వేళ వైద్యులు, పోలీసులతో సమానంగా జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి వీధులు నిర్వహించారు. ఫలితం.. తెలంగాణలో కరోనా కాటుకు గురై వైద్యం చేయించుకునేందుకు సరైన ఆర్థిక స్థోమత లేక అసువులు బారిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారు. కానీ కరోనా కాటుకు బలైపోయిన ఏ ఒక్క జర్నలిస్టు కుటుంబాలను బంగారు తెలంగాణ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదిలా ఉండగా ఉమ్మడి రాష్ట్రం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే సంప్రదాయం ఉండేది. కానీ స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లారు పాలకులు. దీనితో గడిచిన 10 సంవత్సరాలుగా ఇళ్ళ స్థలాలతోపాటు, హెల్త్ కార్డుల సమస్య పరిష్కారం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో మార్పుకు సంకేతంగా తెలంగాణ ప్రజల బంగారు తెలంగాణ పాలకులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సర్కార్ పై తెలంగాణ జర్నలిస్టులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తారని అందరూ ఆశాభావంతో ఉన్నారు. సో... ఇప్పటికైనా తెలంగాణ జర్నలిస్టుల స్వప్నం సాకారం అవుతుందో లేదో వేచి చూడాల్సిందే....? తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పని సుదర్శన్ ఓదెల మండల అక్షరం రిపోర్టర్

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి రూరల్ జనవరి 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు,, ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాబా సాహెబ్ అంబేద్కర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో భక్తుల సందడి





**ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్)**

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు భారీగా మొక్కలు చెల్లించుకున్నారు పెద్దపెల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ పుణ్యక్షేత్రం శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు పవిత్రమైన ధర్మ గుండాల్లో స్థానాల ఆచరించి బోనాలు పట్నాలు కోడెనుకట్టుట తదితర మొక్కలు చెల్లించుకున్నారు ఈమధ్యలో ఆలయానికి పచ్చ తోరణం నిత్య కళ్యాణం లాగా ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటూనే ఉన్నారు అదేవిధంగా ఆలయంలో సౌకర్యాలు అరకొరగా ఉన్నాయని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు

# రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలి

## -అధిపత్య పార్టీలకు ఓట్లు అమ్ముకోవద్దని పిలుపు
## -డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోరాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులు రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్లలో భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజన మహనీయుల విగ్రహాలతో పాటు, బహుజనవాదం బలమైన శక్తిగా మారి,రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. రాజ్యాధికారంతోనే బహుజనులు తలరాతలు మారతాయన్న ఆయన ఆ దిశగా రాజకీయంగా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. రాజ్యాంగంలో కుల,మతాలకు అతీతంగా డా. బి. ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును బీరు, బిర్యానీ,డబ్బులకు అమ్ముకోవద్దని కోరారు.

బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలు రాయితీలు,సంక్షేమ పథకాలకు రాజీపడి, ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేయకుండా పేద వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్న బీఎస్పీకి ఓట్లు వేయాలన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రకుల పేదల అభివృద్ధి కోసం బీఎస్పీ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.సి కేశవరావు, నాయకులు ఎం.జి.కృష్ణ,బండి పృథ్విరాజ్, రెహమాన్ మధు గౌడ్, తురుపాల్, రవిచంద్ర, శారద,గ్రామ సర్పంచ్ ఉండవల్లి జయచంద్ర రెడ్డి, ఎంపీటీసీ లత చంద్ర గౌడ్,ఉప సర్పంచ్ రామన్న,మాజీ సర్పంచ్ వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ మున్సిపాలిటీ శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో 1994-1995 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆద్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మరియు సియం సురేష్ పాల్గొన్ని వారి మిత్రులతో అలనాటి ముచ్చట్లు, ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం ఉపాద్యాయ, ఉపాధ్యానియులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 28/ అక్షరం న్యూస్ :**

మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ పుప్పాల గూడా, శంషాబాద్ మండలంలోని హామీదుల్లానగర్ లో శ్రీ మలన్న జాతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మల్లన్న స్వామి జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కుర్మా ప్రెసిడెంట్ దొడ్డి బిక్షపతి, బాలరాజు, మహేందర్,జి నరేందర్, బి మహేష్, రాము, సర్పంచ్ సతీష్ యాదవ్, నవార్ కళ్యాణ్ రెడ్డి, శేఖర్ యాదవ్, రాజు యాదవ్, ప్రకాష్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ లను ప్రారంభించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి

## అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు






**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో ఆదివారం అయిజ మండలంలోని కొత్తపల్లి మరియు బైనపల్లె గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ లను ప్రారంభించి అనంతరం బింగిదొడ్డి గ్రామంలో పాఠశాల లో నిర్మించి ప్రహరీ గోడ ప్రారంభించిన ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి,అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు. ఈ కార్యక్రమంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు కొత్తపల్లి గ్రామ సర్పంచ్ సత్యమ్మ గోపాల్ యాదవ్, బైనపల్లె గ్రామ సర్పంచ్ సరస్వతి పెద్ద రంగన్న, ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ , ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి న ఎంపీపీ: మాధవి బాల్ రాజ్ గౌడ్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 28/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని మల్కాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆ దివారం ఎంపీపీ మాధవి బాల్ రాజ్ గౌడ్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీకిసొంత భవనం లేనందున యన్ అర్ జీ ఎస్ నిధు లు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించినట్లు గ్రామ పంచాయతీ భవనం పూర్తి కావడంతో మం డల ఎంపిపి మాధవి బాల్ రాజ్ గౌడ్ డిసి సిబి డైరెక్టర్ మత్తమాల సొసైటీ చైర్మన్ కా సాల శ్రీనివాసరెడ్డి తో కలిసిఆదివారంప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ గ్రామ పంచాయతీకి సొంత భవనం లేక ఇప్పటివరకుఅద్దె భవనంలో కొనసా గించామని గ్రామ సర్పంచ్ కాసాల హేమల త రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి టిసి ఉషా గౌడ్, వైస్ ఎంపీపీ పెద్దెడ్ల నర్సిం లు, పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబ ర్లు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

-ప్రశాంతమైన భద్రాద్రిలో అసాంఘిక శక్తుల అరాచకాలను అరికట్టాలి
-లీజ్ వివాదంలో బెదిరింపుల సంస్కృతి మంచిది కాదు
-అటువంటి వారు పట్ల పోలీసుల అప్రమత్తం ఉండాలి : సిపిఎం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం / జనవరి 28/ అక్షరం న్యూస్ :**
గత రెండు రోజులుగా భద్రాచలం పట్టణంలో ఒక రెస్టారెంట్ లీజు విషయంలో నెలకొని ఉన్న పరిస్థితులు భద్రాచలం ప్రశాంతత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నదని, ఇరు వర్గాల మధ్య వచ్చిన స్థలం లీజు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, సీపీఎం హితవు పలికింది. ఈ వివాదాన్ని ఆసరా చేసుకొని కొద్దిమంది అసాంఘిక శక్తులు బెదిరింపులకు పాల్పడడం మంచి సంస్కృతి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తుల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఒక హెూటల్ లీజు విషయంలో జరిగిన పరిణామాలను గమనిస్తుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన సమస్యలను కొంతమంది వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతూ సమస్యను జటిలంజేసి చట్టాల పేరుతో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఇది భద్రాచలం పట్టణ శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి సంఘటనలు భద్రాచలం పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లీజు వివాదంలో పట్టణ హెూటల్ అసోసియేషన్ సభ్యుల మధ్య అనైక్యత రావడం సరైనది కాదని ఆయన అన్నారు. పట్టణంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పట్టణ ప్రముఖులు ఇలాంటి విషయాల్లో సమన్వయం పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శారత్ బాబు, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / జనవరి 28/ అక్షరం న్యూస్ :**
29వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు.



# పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి: ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్






**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 28/ అక్షరం న్యూస్ :**
పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్ వేసి వాటి ఆరోగ్యాన్ని సంరక్షించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపల్, కాళోజి పార్కులో కౌన్సిలర్ నవీన్ ఆధ్వర్యంలో బ్లూక్రాస్ సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేసిన డాగ్స్ వాక్సినేషన్ కార్యక్రమంలో అక్కినేని అమలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు యాంటీ రెబీస్ టీకాలు వేయించడంతోపాటు కుక్కకరిచిన ప్రతి ఒక్కరికీ ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. అందరి సంక్షేమం కోసం చేపట్టే ఇలాంటి కార్యక్రమాల్లో పెంపుడు జంతువుల యజమానులు తమ పెంపుడు జంతువులకు టీకాలు వేయించేలా చూడాలన్నారు. పెంపుడు జంతువుల కోసం ప్రత్యేకంగా వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్, నరేందర్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కావ్య శ్రీరాములు, కమీషనర్ ఫాల్గుణ్ కుమార్, కౌన్సిలర్ వందన నాగేష్, శ్వేత రవికాంత్ రెడ్డి, డాక్టర్ కీర్తిలత గౌడ్, శివగంగా, నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కళాభారతి బ్రోచర్ ఆవిష్కరణ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం / జనవరి 28/ అక్షరం న్యూస్ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం భద్రాద్రి కళాభారతి 22వ అంతర్రాష్ట్ర స్థాయి నాటకోత్సవ సాంస్కృతిక సంబరాల బ్రోచర్ ను ఆదివారం భద్రాద్రి కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4, 5, 6 తేదీలలో 22వ అంతర్రాష్ట్రస్థాయి నాటకోత్సవ సాంస్కృతిక సంబరాలను భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నాటకోత్సవ సంబరాలకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్గడ్ ఒడిస్సా రాష్ట్రాల నుండి కూడా కళాకారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు తెలిపారు. భద్రాచలం ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలని తెలియజేశారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భద్రాద్రి కళాభారతి వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె నరసింహారావు, డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, భద్రాచలం డిపో మేనేజర్ వి. రామారావు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి వెంకటరెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, జి. వెంకటాచార్యులు, తాళ్లపూడి రాము కళాభారతి లీగల్ సలహాదారులు సిహెచ్ఎం అంబేద్కర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ కే అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తూకాలలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / జనవరి 28/ అక్షరం న్యూస్ :**
వ్యాపారులు తూకాలలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా తూనికలు కొలతలు శాఖ అధికారి కే మనోహర్ తెలిపారు. అదివారంకొత్తగూడెం వారాంతపు సంతలో జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చికెన్, మటన్, చేపల విక్రయాల తూకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువు తూకంలో వినియోగదారులు నిశితంగా పరిశీలించాలని చెప్పారు. వస్తువు బరువు సరియైన విధంగా తూకం ఉన్నదో లేదో వినియోగదారులు పరిశీలించుకోవాలని చెప్పారు. తూకం తక్కువున్నట్లు గమనించిన ఆయన వ్యాపారుల నుండి వినియోగదారులకు సరైన తూకం ఇప్పించామని చెప్పారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. వ్యాపారస్తులపై 5 కేసులు నమోదు చేసి, 12 వేల రూపాయలు రాజి (కామ్ పౌండింగ్ ఫీజు) రుసుము విధించినట్లు ఆయన పేర్కొన్నారు.



## మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

### ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ఆవిష్కరణలో తుంబూరు దయాకర్ రెడ్డి




**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 28/ అక్షరం న్యూస్ :/**
కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్య%శీ% ఇస్తుందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. శక్తి సూపర్ షీ (ఎస్ ఎస్ ఎస్) విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గా హారిక నాయుడు ఎంపికైన సందర్భంగా..ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అండగా నిలిచేందుకు వారి హక్కుల పరిరక్షణకు ఇది దోహదపడుతుందన్నారు. మహిళలను మరింతగా ముందుకు నడిపేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. మహిళా రక్షణ వారికి భరోసానిచ్చేలా ట్రిబుల్ ఎస్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అరాచకాలకు ఇక తావు లేదు మంత్రి తుమ్మల.

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 28/ అక్షరం న్యూస్ :/**
ఖమ్మం నగరంలోని 50 వ డివిజన్ లో గుడవర్తి శ్రీనివాసరావు కరుణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ మరియు చేనేత జౌళి శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి ఆత్మీయ అభినందన సభఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ గతంలో ఖమ్మం నియోజక వర్గ పరిధిలోని సామాన్య ప్రజలు ఉద్యోగ వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడ్డారనిఈ సమస్యలను తీర్చేందుకే కావాలని రాహుల్ గాంధీ కోరిక మేరకు ఖమ్మం అసెంబ్లీ నుంచి పోటీచేసి మీ అందరి ఆధార అభిమానాలతో భారీ మెజారిటీతో గెలిచాను అని తెలిపారు.నా చిరకాల కోరిక ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కోసం రైతుగా ఉన్న నన్ను రాష్ట్ర వ్యవసాయ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు అని తెలిపారు..ఖమ్మం నగరంలో ఇకనుంచి అరాచకాలకు తావు లేదు అని ఖమ్మం అసెంబ్లీ నియోజక ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావొద్దని మీ కోసం నేను ఉన్నాను అని తెలిపారు..



# సిఆర్ పిఎఫ్ 212 బెటాలియన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు, సేంద్రీయ విత్తనాల పంపిణీ







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం / జనవరి 28/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిగూడెం అటవీ ప్రాంతంలోని సిఆర్ పిఎఫ్ క్యాంపులో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివాసీలను ఆహ్వానించి పండ్లు, ఫలహారాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు బట్టలు, వ్యవసాయ సేంద్రియ విత్తనాలను పంపిణీ చేశారు. ప్రత్యేకంగా ఈ బెటాలియంలో స్థానిక ఆదివాసి మహిళలకు కుట్టు మిషన్ తరగతులు, విద్యార్థులకు కంప్యూటర్ విద్య శిక్షణ కేంద్రాన్ని 212 బెటాలియన్ పైడిగూడెం క్యాంప్ అసిస్టెంట్ కమాండెంట్ బాలాజీ ప్రారంభించారు. అంతే కాకుండా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి క్రీడా పరికరాలు క్రికెట్ కిట్ వాలీ బాల్, షటిల్ బ్యాట్ లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ బాలాజీ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహపూర్వక సత్సంబంధాలు ఉండేవిధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఆదివాసులందరూ అభివృద్ధి చెందాలని, సన్మార్గం ప్రయాణించాలని విద్యతో పాటు, ఆర్థికంగా సామాజికంగా ముందుండాలని ఆయన కోరారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో జీవించే విధంగా మహిళలకు టైలరింగ్ తరగతులు ఈ బెటాలియన్ క్యాంపు ఆవరణలో నేర్పుతామని, అంతేకాకుండా రేపటి పౌరులకు కంప్యూటర్ విద్యా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ బాలాజీ , ఇన్స్పెక్టర్లు, సైనికులు ఆదివాసీలు పాల్గొన్నారు.



## యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ముల్కనూర్ ఎస్సై సాయిబాబు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 28 (అక్షరం న్యూస్):** యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని, సమాజ మార్పు కోసం కృషి చేయాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు సూచించారు. ఆదివారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా, మద్యం, మత్తు కు దూరంగా ఉండాలని సూచించారు. చదువుపై శ్రద్ధతో, క్రమశిక్షణతో సమాజంలో అందరి పట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని అన్నారు. మహనీయుల ఫోటోలతో నూతన సంవత్సర క్యాలెండర్ ను రూపొందించడం అభినందనీయం అన్నారు. సమాజ మార్పులో విద్యార్థి సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి, జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, విద్యార్థి సంఘ నాయకులు హరీష్, రాజు, సంపత్, సాంబరాజు, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోడ తులస్య దిశ దినకర్మలకు హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్







**ఖమ్మం/ వైరా జనవరి 28 (అక్షరంన్యూస్):** జూలూరుపాడు మండలం కరివేరిగూడెం , తవిసిగుట్ట గ్రామానికి చెందిన బోడ తులస్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశదినకర్మ కార్యక్రమం ఆ గ్రామంలో నిర్వహించారు. ఆ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కృష్ణ ప్రసాద్, బోడా గణేష్ బాబు , కృష్ణన్న (సర్పంచ్) బోడ శాంతిరాం, వేల్పుల నరసింహారావు, బోడ భీమారావు, బోడ భాస్కర్, ధరావత్ లక్ష్మీనారాయణ , గూగులోతు శంకర్ , చింతలపూడి వజీర్, బోడా బాబూలాల్, గుగులత్ రాంబాబు ,తాటికొండ ప్రసాద్, వడ్డే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు .

## పట్టభద్రులు ఎమ్మెల్సీకి ఓటు నమోదు చేసుకోవాలి

- ఆర్పి జయంత్ లాల్



**హనుమకొండ, పరకాల, జనవరి 28, అక్షరం న్యూస్:** నల్గొండ , వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ యొక్క గడువు ఫిబ్రవరి 6 తో ముగియనున్నదని 2021 లోపు పట్టభద్రులందరు ఓటు నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల పట్టణ కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ కోరారు. జయంత్ లాల్ మాట్లాడుతూ పట్టభద్రులు తమ వివరాలు 8341101189 నెంబర్ కు వాట్సప్ ద్వారా పంపినట్లు అయితే మేము వివరాలు నమోదు చేసి నమోదు చేసిన అనంతరం పొందే అప్లికేషన్ నంబర్ పంపుతామని తెలిపారు.గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడ మళ్లీ కొత్తగా ఎన్రోల్ చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కొరకు కావాల్సిన ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ ఫోటో, డిగ్రీ సర్టిఫికేట్, ( ప్రావిజినల్ )వీటిని జత చేసి మా యొక్క 8341101189 వాట్సప్ నంబర్ కి పంపగలరని కోరారు.

## సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులుగా గొడిశాల చంద్రం
- ప్రధానకార్యదర్శిగా తోకల శంకర్ ఎన్నిక

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక,జనవరి28(అక్షరంన్యూస్):**సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ (రి.నెం. 65/2022) నూతన కమిటీని ఆదివారం కరకగూడెం మండలం రాళ్ళవాగు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక కార్యకర్త మరియు ప్రముఖ న్యాయవాది కర్నె రవి, పినపాక ఎంపీటీసీ చింతపంటి సత్యం హాజరయ్యారు. గౌరవాధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్ , అధ్యక్షులుగా గొడిశాల చంద్రం, ఉపాధ్యక్షులుగా యోగి, ప్రధాన కార్యదర్శిగా తోకల శంకర్, సహాయ కార్యదర్శిగా కొంపెల్లి నాగేష్, కోశాధికారిగా అండెం యాకన్న , గౌరవ సలహాదారుగా కొంపెల్లి మల్లేష్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడిశాల చంద్రం మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమానికి నిరంతరం పోరాటం చేస్తామని, అధికారులతో కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నిట్టా వెంకటేశ్వర్లు, కన్నె రమేష్, గుమాసు వెంకటేశ్వర్లు, బోడ లక్ష్మణ్ రావ్, మహమ్మద్ రియాజ్, దొడ్డా శ్రీనివాస్ రావ్, కోటి, రాజశేఖర్, న్యాయవాది నాగార్జున రెడ్డి లు పాల్గొన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గం నకు పలువురు ప్రముఖులు, అధికారులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.



# ఖమ్మంలో ఓర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల





**ఖమ్మం/తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న హజ్రతత్ సయ్యద్ యాకూబ్ షావలీ దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం హాజరయ్యారు. ఈ సదర్భంగా దర్గాలో చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు మంత్రికి వారి ఆచారం ప్రకారం స్వాగతం పలికారు. ముస్లిం మత పెద్దలు శాలువాలు, పూలమాలతో మంత్రిని సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో దర్గా ముజవార్ షేక్ హబీబున్, సల్మాన్, సాహెబ్ హుస్సేన్, నాగుల్ మీరా, ఖాజా మీయ, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆశ్రీఫ్,ఖదీర్,జాకీర్, నవాజ్, షబ్బీర్, సోహెల్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నప్రాసన వేడుకల లో పాల్గొన్న టిపిసిసి మెంబర్లు డిసిసిబి డైరెక్టర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు...

**ఖమ్మం/తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు - నాగలక్ష్మిల మనవరాలైన చి. పర్ణిక మరియు ధర్మ సోత్ నాగేశ్వరరావు - పార్వతిల కుమారుడు చి, తారక రామ్ పుట్టు వెంట్రుకలు తీయు వేడుకలు పండితాపురం బస్టాండ్ లో వేర్వేరు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు చిత్తారి సింహాద్రి యాదవ్, దుబాకుల శ్రీనివాస్ లు పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవి పర్ణికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పర్ణిక తల్లిదండ్రులు మేకల లక్ష్మీనారాయణ, శ్రీవిద్య దంపతులు అతిథులకు ఘనంగా విందు ఏర్పాటు చేశారు. రాజకీయ ప్రముఖులు మరియు బంధువులతోపాటు గ్రామ ప్రజలందరూ విచ్చేసిన ఈ కార్యక్రమం వివాహ వేడుకను తలపించింది. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచి, అందరికీ దగ్గరుండి కార్యక్రమం ఏర్పాట్లను చూశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సానుభూతిపరులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# కామారెడ్డి రక్తదాతల సమూహానికి సామాజిక సేవా పురస్కారం

- రక్తదానంలో కామారెడ్డి జిల్లా రాష్ట్రానికే ఆదర్శం
- రక్తదానసేవలనురాష్ట్రవ్యాప్తంగావిస్తరిస్తాం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్రచైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్: డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి:ఎల్లారెడ్డి/జనవ రి28/అక్షరంన్యూస్** :కామారెడ్డి జిల్లారక్తదా తల సమూహం,ఇంటర్నేషనల్ వైస్ ఫెడరే షన్ ల ఆధ్వర్యంలో ఇప్పటివరకు18 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తలసే మియా చిన్నారుల కోసం రక్తదానశిబిరాలు నిర్వహిస్తూ కరోనా సమయంలో ప్లాస్మాను డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి కావలసిన ప్లేట్ లెట్స్ ను సకాలంలో అంద జేస్తున్నందుకు గాను వీరి సేవలను గుర్తి స్తూ ఆదివారం హైదరాబాద్ లోని మిర్యాల గూడలో జనయేత్రీ ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన తృతీయ వార్షికోత్స వ వేడుకల సందర్భంగా ఉత్తమ సామాజిక సేవ పురస్కారాలను ఐవిఎఫ్ సేవాదళ్ రా ష్ట్ర చైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, ఉపాధ్యక్షుడు ఎల్లా రెడ్డి పట్టణానికిచెందిన ఉపాధ్యాయుడు జ మీల్అహ్మద్,డాక్టర్ పుట్ల అనిల్,కిరణ్ కు మార్,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి లకు ప్రముఖ సంగీత దర్శకుడు,నిర్మాత,సినీ హీరో ఆర్ పి పట్నాయక్ రక్తదానంలో ప్రపంచ రికార్డు ను సృష్టించిన డాక్టర్ సంపత్ కుమార్ జన నేత్రి ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ ము నీర్ అహ్మద్ షరీఫ్ ల చేతుల మీదుగా అం దజేసారుఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ క ర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ2007 నుండి రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామ ని రక్తదానసామాజిక సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని అన్నారు. అనంతరం జమీల్ అహ్మద్ మాట్లాడుతూ సామాజిక సేవలనుఅందిస్తూ అవార్డు పొం దడం సంతోషంగా ఉందని అవార్డును అం దజేసినందుకు జనయేత్రి ఫౌండేషన్ ని ర్వాహకుడు మునీర్ అహ్మద్ షరీఫ్ కు కా మారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషన ల్ వైస్ ఫెడరేషన్ ల తరఫున ఆయన కృత జ్ఞతలు తెలిపారు.



# ఖమ్మం డిసిసిబి చైర్మన్ పదవి మల్లిబాబు యాదవ్‌కి ఇవ్వాలి...

- ఖమ్మం జిల్లా యాదవ సంఘం, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం, బీసీ సంఘాల డిమాండ్

**ఖమ్మం/తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్):** నేలకొండపల్లి లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా యాదవ సంఘం గొర్రెల పెంపకం దారుల సంఘం బీసీ సంఘాల బాధ్యులు. మల్లెబోయిన శ్రీనివాస్,కనకబండి రమేష్, మల్లెబోయిన ఉపేందర్ చిలకల లింగయ్య, మారుతి కోటి మాట్లాడుతూఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ అనిశ్చితి కారణంగా డిసిసిబి చైర్మన్ పదవి కూరాకుల నాగభూషణం కోల్పోవడం దురదృష్టకరమని, ఖమ్మం జిల్లా అగ్రకుల రాజకీయ చదరంగంలో ఎటు చూసినా బలి అయ్యేది బీసీ సంఘాలేనని, ఆ డిసిసిబి చైర్మన్ పదవిని 15 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా డిసిసిబి డైరెక్టర్, గా కొనసాగుతూ ఉన్న మల్లి బాబు యాదవ్ దాదాపు 25 సంవత్సరాల పాటు గా జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు,గా కామేపల్లి మాజీ జెడ్పిటిసిగా , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా, ఇల్లందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గొర్రెల పెంపకం దారుల స్టేట్ డైరెక్టర్ గా మచ్చలేని రాజకీయ నాయకుడిగా పని చేసిన మేకల మల్లిబాబు యాదవ్ కు కేటాయించాలని ఖమ్మం జిల్లా యాదవ సంఘం, గొర్రెల పెంపకం దారుల సంఘం, పలు బీసీ సంఘాల బాధ్యులు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షల ఓటు బ్యాంకు ఉన్న యాదవులకు జిల్లా రాజకీయాల్లో ఏనాడు పెద్ద పదవి ఇవ్వలేదని, ఇచ్చిన డిసిసిబి చైర్మన్ పదవి కూడా మధ్యలోనే ఆగిపోయిందని, తిరిగి యాదవులకే కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వ రథసారథులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లోనూక వెంకటేశ్వర్రావు చంద్రకాని మధు, బొమ్మ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుడు చెందుపట్ల సునీల్ రెడ్డికి ఘన సన్మానం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 28/అక్షరం న్యూస్:** బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా చందుపట్ల సునీల్ రెడ్డి నియమితులై మొట్ట మొదటి సారిగా పెద్దపల్లి కి వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రం పెద్దపల్లి లోని అమర్ చంద్ కల్యాణ మండపం లో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సునీల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. రామగుండం నియోజకవర్గం నుండి సన్మానించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక, నాయకులు కొమ్ము శ్రీనివాస్,జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్ఠల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్, అడ్డగుంటపల్లి మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ కుమార్,రామగుండం మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్, నాయకులు వడ్డేపల్లి సదానందం పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన ముగింపు కార్యక్రమం



**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి జనవరి 28 అక్షరం న్యూస్:** గోదావరిఖని కాకతీయ నగర్ దర్బార్ లో తాజుద్దీన్ బాబా జన్మదిన పురస్కరించుకొని ఆదివారం దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో బాబా జన్మదిన వేడుకల ముగింపు ఘనంగా నిర్వహించారు. గుజరాత్ తాజుద్దీన్ బాబా పుట్టిన రోజు సందర్భంగా దర్బార్ లొ కేక్ కట్ చేసి అనంతరం బాబా మందిరంలో పుణ్యావచన,కూల్ భక్తులకు పుణ్యావచన కార్యక్రమం,భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట..


- ఎస్ఎస్ఎస్ పోస్టర్ ఆవిష్కరణలో తుంబూరు దయాకర్ రెడ్డి..




**ఖమ్మం/ తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్) ఖమ్మం:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్య%శీ% ఇస్తుందని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. శక్తి సూపర్ షీ (ఎస్ ఎస్ ఎస్) విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గా హారిక నాయుడు ఎంపికైన సందర్భంగా.. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు అండగా నిలిచేందుకు, వారి హక్కుల పరిరక్షణకు ఇది దోహదపడుతుందన్నారు. మహిళలను మరింతగా ముందుకు నడిపేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. మహిళా రక్షణ, వారికి భరోసానిచ్చేలా ట్రిబుల్ ఎస్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు చెల్లించే అల్లోవేన్స్ (పెర్క్స్) ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించాలి

- రామగుండం పరిసర ప్రాంతాల్లో సింగరేణి అనుబంధ సంస్థలు ఏర్పాటు చేయాలి
- సింగరేణి సీఎండి ని కోరిన ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 28/అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ సిఎండి బలరాం నాయక్ ని కలిసి సింగరేణి వ్యాప్తంగా ఉన్న పలు కార్మికుల సమస్యల పై ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ చర్చించారు.సింగరేణి లో అధికారులకు చెళ్ళించినట్టే ప్రకృతి కి విరుద్ధంగా ప్రమాదకరమైన పరిస్థితులలో పని చేస్తున్న సింగరేణి కార్మికులకు చెల్లించే అల్లవెన్స్ ల పై (పెర్క్స్) మీద ఇన్ కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఎనర్జీ మంత్రి భట్టి విక్రమార్క ని కలిసి కోరటం జరిగిందని,సింగరేణి లో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు 18000 -27000 వరకు పెర్క్స్ మీద 20-30 % ఆదాయపు పన్ను విదించబడుతుందని,కోల్ ఇండియా లో ఇది యాజమాన్యమే కార్మికులు రీఅంబర్స్మెంట్ చేస్తుందని ,అదే విధంగా సింగరేణి లో అధికారులకు దాదాపు 50 శాతం (7.5 శాతం క్వార్టర్,వాటర్,ఎలక్ట్రిసిటీ,35 శాతం కాఫీటరియా అప్రోచ్) అల్లోవెన్స్ పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ యాజమాన్యమే చెళ్ళించినపుడు ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు కూడా యాజమాన్యమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు వారు చెల్లించే దానితో పోల్చుకుంటే కార్మికులకు చెళ్ళించేది చాలా తక్కువ అని జనక్ ప్రసాద్ తెలిపారు.అదే విధంగా రామగుండం పరిసర ప్రాంతాల్లో సింగరేణి అనుబంధ సంస్థలు ఏర్పాటు చేయాలని సంబంధిత పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయం పై సానుకూలంగా ఉన్నారని అనుబంధ సంస్థపై సమగ్ర నివేదిక రూపొందించాలని కోరారు. దీని ద్వారా రామగుండం,మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులను ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారవుతమని సింగరేణి అనుబంధ సంస్థలు నెలకొల్పి సింగరేణి కి అవసరమైన ముడి సరకులు మనమే తయారు చేయటం వల్ల రవాణా ఖర్చు తగ్గి కోట్ల రూపాయలు అదా అవుతుందని అన్నారు. వీటికి సిఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తూ పెద్దపల్లిని ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి



- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- సాంకేతికత ఉన్నచోట లిఫ్ట్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలి
- జిల్లా అధికారుల కోసం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- పంటలు దెబ్బతినకుండా సాగునీటి విడుదలకు చర్యలు
- రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట కార్యాచరణ
- ఐటీ రంగంలో ఉపాధి కోసం శిక్షణ అందించే టాస్క్ స్కిల్ సెంటర్ త్వరలో ఏర్పాటు
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -28 అక్షరం న్యూస్:** ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తూ ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.

ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు.

లిముందుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అమలు చేయడంలో పెద్దపెల్లి జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉంటుందని, మంత్రి ఆదేశాల మేరకు విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్యారెంటీ పథకాల పై దరఖాస్తులు స్వీకరించి వంద శాతం ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులతో జిల్లా అధికారులు భోజనం చేయడం వల్ల ఆహార నాణ్యత మెరుగుపడిందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పక్కా కార్యాచరణ రూపొందించు కొని అమలు చేస్తున్నామని అన్నారు.

లాభదాయక పంటలైన ఆయిల్ పామ్, కూరగాయల సాగు వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని డివిజన్ల వారీగా నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. లిమహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తున్నదని, ఇప్పటి వరకు 10 కోట్ల పైగా జీరో టికెట్లను జారీ చేశామని, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం ఉపయోగ పడుతుందని అన్నారు.

మహాలక్ష్మి పథకం అమలులో వచ్చే సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించడానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు బస్సులో ప్రయాణించా రని, ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబర్చిన పెద్దపల్లి జిల్లా అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని మంత్రి పేర్కొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం వల్ల మన జిల్లాలో 1400 పైగా రోగులు ఇప్పటి వరకు లబ్ది పోందారని అన్నారు. విద్య, వైద్య రంగాలపై కలెక్టర్ ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యవసాయ శాఖలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా అవగాహన కల్పించాలని, రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించే దిశగా సాంకేతికంగా అనుకూలంగా ఉన్నచోట్ల ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని మంత్రి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మార్చి చివరి నాటికి పంచాయతీరాజ్ శాఖ తరపున మంజూరు చేసిన ఉపాధి హామీ పనులు పూర్తిచేయాలని, డిఎంఎఫ్టీ ఫండ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నిర్మించేందుకు, ఆస్పత్రుల విస్తరణకు, రెసిడెన్షియల్ పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని మంత్రి తెలిపారు.ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా సాంస్కృతిక చరిత్రను చాటి చెబుతూ జిల్లా కలెక్టరేట్లో మ్యూజియం, అదే విధంగా ఉద్యోగుల కోసం లంచ్ రూమ్ లు, గ్రంథాలయ ఏర్పాటు చేసిన కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. లిలిపెద్దపల్లి జిల్లా అధికారుల కోసం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారుచేయాలని మంత్రి కలెక్టర్ ఆదేశించారు.లి

రైతులు వేసిన పంటలకు ఇబ్బందులు కలగకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి విడుదల షెడ్యూల్ పై స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలని, ఎట్టి పరిస్థితుల్లో పంట ఎండిపోకుండా జాగ్రత్తలు వహించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులు సంపూర్ణ సమాచారంతో నివేదిక సమర్పించాలని, రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ఇబ్బందులు ఉన్న గ్రామాలలో పాత నీటి సరఫరా వ్యవస్థను పునరుద్ధరించాలని మంత్రి తెలిపారు.

అక్రమ ఇసుక తరలింపుపై కఠినంగా వ్యవహరించాలని, ఇసుక తరలింపు వాహనాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఓవర్లోడ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, కేటాయింపులు పూర్తయిన వెంటనే ఇసుక తరలింపు ప్రక్రియ నిలిపివేసే విధంగా చూడాలని, అక్రమ ఇసుక తరలింపు నివారణపై కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

లిలివిద్యార్థులకు ఐటి రంగంలో పనిచేసేందు కు అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ ఉపాధి లభించేలా శిక్షణ అందించే టాస్క్ శిక్షణ కేంద్రం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటామని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని నర్సింగాపూర్, ఖిలవనపర్తి గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ మిగులు భూమిని పేదలకు పంచాలని కోరారు.

ధర్మారం మండలంలో ఉన్న మేడారం రిజర్వాయర్ ద్వారా సాగునీరు , త్రాగునీరు అందించే విధంగా శాశ్వత పరిష్కారం చూపించాలని, భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యలకు త్వరితగతిన పరిష్కరించా లని, రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిలిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి ఎస్సారెస్పీ నీటి విడుదల సరిగ్గా జరగడం లేదని, రైతుల పంటలు ఎండిపోకుండా అవసరమైన మేర నీటి విడుదల ప్రణాళిక బద్ధంగా చేయాలని అన్నారు.

డీ 83, డీ 86 కాల్వ ఆయకట స్థిరీకరణ కోసం పత్తిపాక నర్సింగాపూర్ రిజర్వాయర్ నిర్మించాలని కోరగా, మంత్రి స్పందిస్తూ వెంటనే నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.


స్థానిక అవసరాల కోసం ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటున్నారని, పెద్ద పెద్ద లారీలు అక్రమ ఇసుక తరలింపును మాత్రం పట్టించుకోవడంలేదని, అక్రమ ఇసుక తరలింపును వెంటనే నివారించాలని అదే సమయంలో స్థానిక ప్రజలు వారి అవసరాల కోసం ఇసుక తీసుకెళ్లే విధంగా అనుమతించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్నలిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,లి స్థానికంగా కార్పొరేషన్ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని కోరారు. డి.ఎం. ఎఫ్. టి, సి.ఎస్.ఆర్. నిధులు పెద్దపల్లి జిల్లాకు మాత్రమే లభించేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టుపై లిఫ్ట్ పనులు త్వరిత గతిన పూర్తి చేసి ప్రారంభించాలని, టోల్ గేట్ వద్ద సర్వీస్ రోడ్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరిఖని బ్రిడ్జి వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో గంజాయి వ్యాప్తి విపరీతమవుతుందని పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని ఎమ్మెల్యే కోరారు.

అంతకుముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యూజియం, గ్రంథాలయం, లంచ్ రూంలను మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్, డి.ఆర్.డి.ఓ. శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, మంథని ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తూము రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమా కాంత్, డిపిఓ చంద్రమౌళి, డీ.ఎస్.ఓ. ఏ. ప్రేమ్ కుమార్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ఈ. ఈ., డి.పి.ఆర్.ఈ., వివిధ శాఖల జిల్లా, డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాధనతో ఏదైనా సాధ్యమే - గుండాల కృష్ణ..





**ఖమ్మం/తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్):** విద్యార్థులు తాము ఎంచు కున్న లక్ష్యం కోసం ఇష్టపడి చదువుతూ కృషి చేస్తే ఏదైనా సాధ్యమే అవుతుందని ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబిఒ) ఆధ్వర్యంలో ఆదివారం కళాశాలలో మూడవ తరగతి నుండి 10వ తరగతి వరకు రాష్ట్రంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి మొదటి ప్రయత్నంలో విఫలమైతే కుంగిపోవాలసిన అవసరం లేదన్నారు. తిరిగి ప్రయత్నిస్తే అసలయిన పరీక్షలో విజయం తప్పక వరిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు విజయం సాధించేందుకు సాధనతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థి అంతిమ లక్ష్యం వార్షిక పరీక్షలలో విజయం సాధించడంగా నిర్దేశించుకొని దాని కోసం కృషి చేయాలని సూచించారు. ఈ చిన్నారుల నుండి భవిష్యత్తులో ఇంజనీర్లుగా, డాక్టర్లుగా పలు రంగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కాగా ఈ పరీక్షకు రాష్ట్రంలోని జడ్చర్ల, మహబూబ్నగర్, సిద్దిపేట, హానుమకొండ, వరంగల్, మిర్యాలగూడెం, కోదాడ, మహబూబాబాద్, సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, హైదరాబాద్, విజయవాడ, తిరువూరు, తదితర ప్రాంతాలలో గల పలు పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. అకడమిక్ డైరెక్టర్ జి. ప్రవీణ్ కుమార్, సంస్థ డైరెక్టర్ ఎ. రామకృష్ణ, స్టేట్ ఇన్చార్జ్ కె. కావ్య, కోఆర్డినేటర్ అకిల్, సంస్థ సిబ్బంది దివ్య, వినయ్, దుర్గాప్రసాద్, శరణ్యా, ఈశ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నామ ఆదేశాలతో పలు కుటుంబాలకు పరామర్శ..





**ఖమ్మం/ తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో ఆదివారం రఘునాథ పాలెం మండలం పరికల బోడుతండాలో మృతి చెందిన శతాధిక వృద్ధుడు బానోత్ బిల్యా నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలిపి , నివాలర్పిం చారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యు లను పరామర్శించి ,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారిని ఓదార్చారు.మృతుడి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు , సర్పంచులు ధరావత్ రామ అరుణ నాయక్ , గుజారి అమర్ సింగ్ ,మోతీలాల్ ఉప సర్పంచ్ బానోత్ ఈరి,వాకదాని కోటేశ్వరరావు, వార్డు సభ్యులు చందులాల్ తదితరులు పాల్గొన్నారు .కాగా అదే గ్రామంలో మృతి చెందిన బానోత్ పార్వతి భౌతిక కాయాన్ని కూడా సందర్శించి , నివాలర్పించారు. ఫోన్ లో ఎంపీ నామ పరామర్శ.. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఫోన్ లో మృతుడు బిల్యా నాయక్ కుటుంబాన్నిపరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ నామ ఫోన్ లో కుటుంబ సభ్యులతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడికి సంతాపం తెలిపి, నివాలర్పిం చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఎంపీ నామ నాగేశ్వరరావు.

# క్రీడా స్ఫూర్తి ప్రదర్శిస్తే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది





**- మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్**

**మంచిర్యాలబ్యూరో,జనవరి28,(అక్షరం న్యూస్):** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మంచిగా ప్రతిభ కనబరిస్తే తప్పకుండా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేక అన్నారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల స్పోర్ట్స్ క్లబ్ (ఓఎంఎస్ సి)ఆధ్వర్యంలో తూముల భీమయ్య ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేత జట్లకు ఆదివారం మున్సిపల్ క్రీడా మైదానంలో ఆ రోజు జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్,మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి హాజరైనారు.ఆ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ..క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలో పాల్గొనాలని,ఉత్తమ ఆటగాళ్లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఆ టోర్నమెంట్ లో విజేత జట్టుగా నిలిచిన ఎడ్ల రవి సింగపూర్ జట్టుకు 50 వేల నగదు ట్రోఫీ,రన్నర్స్ జట్టు రజక టీముకు రూ.25 వేల నగదు,ట్రోఫీని అందజేశారు.

ఆ టోర్నమెంట్లో భాగంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఎర్రం ప్రభాకర్ జట్టుకు కూడా విన్నర్స్ ట్రోఫీని అందజేశారు.ఆ.కార్యక్రమంలో ఓఎం ఎస్సీ క్లబ్ గౌరవ అధ్యక్షులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,క్లబ్ అధ్యక్షులు బొలిశెట్టి కిషన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం ప్రభాకర్,ఉపాధ్యక్షులు తూముల ప్రభాకర్,సింగిల్ విండో డైరెక్టర్ తూముల వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ,టోర్నమెంటు ఆర్గనైజర్లు గొర్రె వైభవ్ కుమార్, బక్క సాయి, కుంటాల శంకర్, నామాల విజయ్, గొర్రె సాయి,ఉప్పరి సాయి,దశరథ్,ఆంబ్రోస్, రమేష్ యాదవ్, మొగిలి, ఎడ్ల మల్లేష్ ,ఎలుక శ్రీనివాస్,లవన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్





**మంచిర్యాలబ్యూరో,జనవరి28,(అక్షరం న్యూస్):** జిల్లా కేంద్రంలో కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో ఆదివారం మాల మహానాడు మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్ చేతుల మీదుగా మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన నక్క శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేసారు.ఆ కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర కన్వీనర్ ఆశాది పురుషోత్తం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలితపు శంకర్,రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరేష్,జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి సొల్లు శ్రీనివాస్,దాసరి రామన్న,జంజు పల్లి నర్సింగ్,సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాంను కలిసిన గ్రీన్ ఫీల్డ్ రైతులు



**హనుమకొండ, పరకాల, జనవరి 28, అక్షరం న్యూస్:** ఎమ్మెల్సీ కోదండరామ్ ను గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రైతులు కలిసి తమ గోడును వెలబుచ్చుకున్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయనను కలిసి పరకాల నియోజకవర్గ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే బాధితులు కలిసి తమ బాధలను విన్నవించుకున్నారు. బూర్గుల రామచంద్రరావు ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం లోని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే బాధితులు ఆయనను కలిశారు. కేంద్ర ప్రభుత్వం పచ్చని పంట పొలాలను గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రూపంలో లాగేసుకుంటుందని వారు ఆయనకు వివరించారు. దీనికి బదులుగా ప్రత్యామ్నాయంగా వరంగల్ జిల్లాలో ఎన్నో రోడ్లు ఉన్నాయని వాటిని అనుసంధానం చేసి రైతులకు చెందిన భూములను కాపాడాలని రైతులు ఆయనను కోరారు. గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిసి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ గోడును వివరించి భూములు పోకుండా చూడాలని అన్నారు. పరకాల నియోజకవర్గం లో రెండు వేల ఎకరాల భూమి పోతుందని అలాంటి భూములు రైతులకు మరోచోట దొరకవు అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అనేక పర్యాయాలు కేంద్ర రోడ్ రవాణా శాఖ మంత్రి ఇతర మంత్రులకు తమ సమస్యలను తెలిపామని, అయినా పట్టించుకోవడంలేదని వారు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి మా సమస్యలను తమ సమస్యలను వివరించి న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోదండరామును కోరారు.

**ఘనంగా సన్మానం..**

ఎమ్మెల్సీగా ఎన్నికై మొదటిసారిగా ఆయనను కలిసిన సందర్భంగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే బాధిత రైతులు ఆయనను కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఇంతకుముందు రైతులు తమ సమస్యను పరిష్కరించాలని కోదండరాములు కలిసిన విషయాన్ని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి భూమిపై ఆధారపడ్డ రైతులకు న్యాయం చేయాలని లేదంటే రైతులకు గురితాల్లే ఉంటాయని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం నుండి రైతులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



**హనుమకొండ, పరకాల, జనవరి 28, అక్షరం న్యూస్:** పరకాల విలీన గ్రామమైన సీతారాంపురంలో నల్లెల సరిత శ్రీనివాస్ ల పుత్రిక సాత్విక నూతన వస్త్ర పుష్పలంకరణలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్. ఆయనతో పాటు సిరంగి సతీష్ కుమార్, మెంతుల సురేష్, మోకిడి రాజేశ్వరరావు, ఎంగిలి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి అభిమానులు



**కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 28 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ మేడారం, రామప్ప ఆలయాల్లో తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీగిరి రంగారావు, బిల్ల సంతోష్ కుమార్, పండుగ పరశురాములు, అందే రాజయ్య గత ఎన్నికల సమయంలో మొక్కుకున్నారు.ఈ సందర్భంగా ఆదివారం మేడారం, రామప్ప ఆలయాల్లో కు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## నిరుపేద పిల్లలకు పండ్లు నిత్యవసర సరుకులు అందజేత...



**మహబూబాబాద్/మహబూబాబాద్/జనవరి 28/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలంలోని ఎస్వివి 2011-12 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడి జ్ఞాపకార్థం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అనాథాశ్రమంలో 25 మంది నిరుపేద పిల్లలకు ఆదివారం నాడు నిత్యవసర సరుకులతో పాటు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తమ స్నేహితుడైన గూడూరు మండలం తీగలవేణి గ్రామానికి చెందిన గుగులోతు సాయికుమార్ గత సంవత్సరం క్రితం దురదృష్టవశాత్తు మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు.తన జ్ఞాపకార్థంగా అనాథాశ్రమంలోని పిల్లలకు బియ్యం,నిత్యవసర సరుకులు,పండ్లు,స్వీట్లు,బ్రెడ్ ప్యాకెట్లు ఇతరత్రా సామాగ్రిని వారికి అందజేశారు.తమ మిత్రుడి ఆత్మకు శాంతి చేకూరాలని మనసా వాచా కర్మణా ఆ భగవంతున్ని కోరుకున్నారు.అనాథాశ్రమంలోని పిల్లలకు వీరు చేసిన కార్యక్రమాన్ని చూసిన పలువురు స్నేహానికి మిన్న లేదంటూ అభినందించారు.ఈ కార్యక్రమంలో కంచ రవి,ఏసళ్ళ రాజు,సాయికుమార్, బుడిగబోయిన అశోక్,హరీష్,రాజు,రాకేష్, పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం వెంకటయ్య కుటుంబం

**- పలువురు ప్రముఖ వక్తల ఉద్ఘాటన సంస్మరణ కార్యక్రమంలో మొక్కలు పంపిణీ**




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /జనవరి.28/ అక్షరం న్యూస్:** సమాజ శ్రేయస్సుకై అనునిత్యం పరితపిస్తూ, అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్న మొక్కల వెంకటయ్య కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష, పిసిసి సభ్యులు జేబీ శౌరి, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ వాసిరెడ్డి రమేష్ బాబులు పేర్కొన్నారు. ఇటీవల మొక్కల వెంకటయ్యకు పుత్ర యోగం జరిగిన సంగతి అందరికీ విదితమే. దాన్ని పురస్కరించుకొని, ఆదివారం ఆయన ఇంటి వద్ద ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమం లో పలువురు పాల్గొని మాట్లాడారు. రాయి నగేష్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెంకటయ్య గత 40 సంవత్సరాలుగా సింగరేణి అధికారిగా, అభ్యుదయ వాదిగా, పర్యావరణ వేత్త గా సమాజ హితంకై అనేక కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. శోక శోకసంద్రం లో ఉన్న ప్పటికీ, కుమారుని జ్ఞాపకార్థం మొక్కలను పంచడం అభినందనీయమన్నారు. వారి కుటుంబానికి ప్రకృతి ఓదార్పుని ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం మొక్కల వెంకటయ్య, ఆయన సతీమణి లక్ష్మి, బాలశౌరి, డాక్టర్ రమేష్ బాబులు కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ వివిధ రకాల పండ్ల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రముఖ వైద్యులు వి. ఉపేందర్ రావు, కృష్ణ చైతన్య, ఇరుకు బాబురావు, రామనాథం, జిల్లా పౌర సంబంధాల అధికారి శీలం శ్రీనివాస్, ప్రముఖ అభ్యుదయ కవి, రచయిత బల్లెం సామే లు, జేమ్స్ ఎడ్విన్, లగడపాటి రమేష్, కరిష రత్నకుమారి, నరసింహారావు, లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లతోపాటు వెంకటయ్య మిత్ర బృందం, ప్రకృతి ఆశ్రమం సభ్యులు, బంధువులు, శిష్యబృందం, మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, కమలా రాణి, శ్రీరంగం సంపత్, దైద వెంకన్న, మొక్కల సాంబయ్య, రామంచ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్, గౌస్, సుగుణ రావు, బాసిత్, మల్లయ్య, సతీష్, ప్రభాకర్, లక్ష్మి, చంద్రమౌళి, దేవనపల్లి రమేష్,లక్ష్మి, శోభారాణి, రాజమణి, శిరీష, శంకర్, విజయ్, అప్పారావు, సువాలి, నాగ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జోలికి వస్తే బిజెపిని భూస్థాపితం చేస్తాం

**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/ జనవరి 28 (అక్షరంన్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలోతెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం మాట్లాడుతూ. తెలంగాణలో మూడు పార్లమెంట్ స్థానాలు మాలలకి ఇవ్వాలి. బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో ఓటు రాజకీయాన్ని చేసి దళితులను.విభజించడాన్ని తీవ్రంగా ఖండిస్తుంది వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మూడు రిజర్వేషన్లు స్థానాల్లో మాలలకు అన్ని పార్టీల అభ్యర్థులను అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని అన్నారు రాష్ట్రంలో మాలల కోసం సుదీర్ఘమైన ఉద్యమాన్ని చేసి అక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న సందర్భంగా మనువాద పార్టీ బిజెపి ఎస్సీ వర్గీకరణ పై కమిటీ వేయడం మత రాజకీయాలు చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు బిజెపి మనువధ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్ సి ఎస్ టి బి సి మైనార్టీలందరూ బానిసలయ్యే అవకాశాలు ఉన్నాయన్నర్ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్,జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు,మండల అధ్యక్షులు లక్కం బాబు,సత్యం దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 28:** రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, గ్రామ వార్డు సభ్యులను గ్రామానికి చెందిన యువకులు మారపాక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు ఈ నెలలో ముగుస్తుండడంతో ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో వైరస్ సోకిన వారికి అదేవిధంగా చనిపోయిన వారికి దగ్గరుండి సేవలందించిన సర్పంచ్ కోయ్యడ మల్లేష్ సేవల పట్ల పలువురు అభినందించారు. ఈసందర్భంగా సర్పంచ్ కొయ్యడ మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, పల్లెప్రకృతి వనం, నర్సరీ, స్మశానవాటిక, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డు వంటి పనులు చేశామన్నారు. ప్రతీ రోజు తాగునీటి సౌకర్యం, వీది దీపాల నిర్వాహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది ప్రతీ ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామస్థాయి అధికారులు అంగన్వాడీ, ఆశ, వీవోఏ, ఏఎన్ఎం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉప సర్పంచ్, వార్డు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యుల సహాకారం ఎంతో ఉందన్నారు. అభివృద్ధిలో సహాకారం అందించిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను సన్మానించిన నాయకులు, ఉద్యోగులు



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.28/ అక్షరం న్యూస్:** ఆర్సి.హెచ్ .పి రుద్రంపూర్ నందు ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రజాక్ కార్మికులపై చూపిన ప్రేమ అనురాగాలు మరియు కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, జనక్ ప్రసాద్ , త్యాగరాజు ,రజాక్ ను కొత్తగూడెం ఐఎన్టిసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా ఎంపీక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎస్కే గౌస్ ,క్రాంతి కుమార్, శంకర్ బాబు, క్రాంతి, రాధాకృష్ణ, ఉమేష్, దాసరి శీను, ఆనందరావు, నరేష్, ప్రేమ్ కుమార్, కేశవరెడ్డి, వినయ్, సుబ్బరాజు, ఆర్ శీను, సాంబశివరావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు ,రోశయ్య, సమ్మయ్య, అభి ధ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యనికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**-ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల/రుద్రంగి,జనవరి28(అక్షరం న్యూస్):** ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో పల్లె దవాఖానాలు, షెడ్యూలు కులాల బాలుర వసతి గృహంలో డైనింగ్ హాల్ లైబ్రరీ ల్యాబ్ లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ లను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని అందులో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు.. ప్రజలందరూ పల్లె దవాఖానాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.. దశలవారీగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు.. హైదరాబాదులో నిన్నటి రోజు కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు విడుదలకు హామీ ఇచ్చారని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయి అని అన్నారు.. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను సన్మానించి శుభాకాంక్షల తెలిపిన ప్రముఖులు



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.28/ అక్షరం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ గ నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు ను పలువురు పట్టణ ప్రముఖులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని కొత్వాల ను పూలమాలలు, బొకే లతో ముంచెత్తారు. శాలువాలతో సన్మానించి, బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్. డి.ఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, ఎస్వీ ఆర్కే ఆచార్యులు, దారా శ్రీనివాస్, నయ్యర్, మూర్తి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, బాదర్ల జోషి, గంధం నర్సింహారావు, బాలాజీ, భట్టు మురళి, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, హెచ్. మధు, పులి సత్యనారాయణ, ఎస్. కె. చాంద్ పాషా, దారా చిరంజీవి, వజ్జల రాము, సూర్య కిరణ్, భట్టు ప్రవీణ్, గండు భరత్, బోడా భీమా నాయక్, మాలోత్ కోటి, రాము, వీరు నాయక్, దేవా, రవూఫ్, రేగలగడ్డ శ్రీను, వసంత రావు, సాంబశివ రావు, శెట్టి కమలాకర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం క్రీడలను ప్రోత్సహించాలి





**- ఆత్మరక్షణ, ఆరోగ్యానికి మార్షల్ ఆర్ట్స్ దోహదం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా**

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం జనవరి.28 అక్షరం న్యూస్ బీ ఆత్మరక్షణకు, ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా అన్నారు. ఇంద్రాల శ్రీధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉర్దూ ఘర్ షాది ఖాన లో జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి 2024 రిపబ్లిక్ కప్ ఓపెన్ కరాటే క్రీడాపోటీలను ఆదివారం అయన ప్రారంభించి మాట్లాడారు. మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడలు, సాంస్కృతి రంగాలకు అనాదిగా కొత్తగూడెం పట్టణం వేదికగా నిలుస్తోందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను కనబర్చి ఈ ప్రాంతానికి పేరుప్రఖ్యాతలు తెచ్చిపెట్టిన వారు ఎందరో వున్నారన్నారు. ఆధునిక పోకడలు, పాశ్చాత్య సంస్కరుతికి అలవాటుపడి పెడదోవపడుతున్న యువతను సరైన మార్గంలో నడిపించేందుకు మార్షల్ ఆర్ట్స్, క్రీడలు, సాంస్కృతి రంగాలు ఎంతగానో ఉపయోగపడతాయని, అందుకోసం కరాటే క్రీడల్లో శిక్షణ ఇస్తూ రెండు రాష్ట్రాల స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బత్తుల సురేష్, వాసు, మురుగన్, శేఖర్, నాగేశ్వర్ రావు, పవన్ రెడ్డి, పవన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గేద్దాడి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది..





**- వైభవంగా అక్షరాల తోవ 6వ వార్షికోత్సవం**
**- వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ...**
**- కథలు, కవితల విజేతలకు పురస్కారాలు..**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 28 (అక్షరంన్యూస్ ):** సమాజాన్ని మార్చగలిచే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ "అక్షరాల తోవ" 6వ వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 'అక్షరాల తోవ సాహిత్య సంస్థ' 6వ వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు, కవితలతో ప్రచురించిన వార్షికోత్సవ సంచికను ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆవిష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ... కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అని అన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న సంఘటనలను సాహిత్యం ద్వారా వివరిస్తూ అందరినీ చైతన్యపరచాలన్నారు. ఆరేళ్లుగా సాహిత్యంలో విశేషకృషి గావిస్తున్న అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌ను అభినందించారు. మరో అతిథి యలమద్ది వెంకటేశ్వర్లు(వైవి) మాట్లాడుతూ... తనకు సాహిత్యంలో ప్రవేశం లేదని, అభిరుచి ఉందని, సాహిత్యాన్ని ప్రోత్సహించే వారంటే ఇష్టమని, అందుకు తాను ఇతోధికంగా సాయం చేస్తుంటానని అన్నారు. అనంతరం 'కథా' విజేతలు బి.కళాగోపాల్(నిజామాబాద్), బివి శివప్రసాద్ (విజయవాడ), పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) అక్షరాలతోవ పురస్కారంతో పాటు నగదు బహుమతులను అందచేశారు. కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం)కు ప్రోత్సాహక బహుమతిని అందచేశారు. 'కవితా' విజేతలను సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా మొగిలి గుణకర హాస్యవల్లరి, పాగి వెంకన్న, మూసా పాడిన పాటలు సభికులను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పురిమళ్ల సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షుకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు.


# వివిధ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా / కిషన్ పుర / పశ్చిమ నియోజకవర్గం/ అక్షరం న్యూస్:** హన్మకొండ కిషన్ పుర వాగ్దేవి కాలేజీలో నేడు తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్ర్యమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘ నేతలు ఎమ్మెల్యేను సన్మానించారు.అనంతరం హన్మకొండలోని 100 ఫీట్ రోడ్, తులసి బార్ వద్ద నూతనంగా ఏర్పాటు లక్ష్మీగణపతి టైర్స్, ఫోమ్ కార్ వాష్ షాప్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించాడు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో షాప్ ఏర్పాటు చేసుకొని తమ కాళ్లపై తాము నిలబడటం చాలా సంతోషదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, డాక్టర్ పులి అనిల్ కుమార్, కూర వెంకట్, తి. శేష, చిందం ప్రకాష్, మల్ల మారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ఆర్య సమాజం సేవలు భేష్



**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.28/ అక్షరం న్యూస్:** సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఆర్య సమాజం అన్నింటిలో ముందుందని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచ లోని ఆశ్రమంలో ఆర్య సమాజం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి శ్రీమద్ భగవద్గిత కంఠస్థ పోటీలు నిర్వహించారు. అన్ని వయస్కుల వారికి నిర్వహించిన ఈ పోటీల్లో సుమారు 200 మంది పాల్గొనగా ప్రధమ, ద్వితీయ, తృతీయ విజేతలకు కొత్వాల గ్రంధాలను బహుకరించారు. మణుగూరు, సిద్ధిపేట, భద్రాచలం గీతాప్రచార సమితి సభ్యులు, విశ్వా హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నిర్వాహకులు గంజి యాదగిరి, మురికి ఆంజనేయులు, బాల గంగాధర్, కనకరాజు, రాధిక, సంతోష్, మౌనిక, పద్మజ, రంగమ్మ, విమలాదేవి, చంద్రకళ, రాధ, శరత్, రమేష్, వెంకట్, కిరణ్, మల్లేష్ పాల్గొన్నారు.